తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 వెల: 3 సంపుటి:3 సంచిక: 139

ఆదివారం అక్టోబర్ 19, 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

**అనుకున్న దాన్ని మించి ప్రజలకు మేలు**

**మీడియాతో ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్**



న్యూఢిల్లీ,అక్టోబర్18(అక్షర గళం): ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. తాము అనుకున్న దానికన్న ఎక్కువగానే ప్రజలకు మేలు జరుగుతోం దన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దాని కంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టా మన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశిం చిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నా రన్నారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్ర మంలో కేంద్ర మంత్రులు మిగతా.. 2లో

## సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

2లో






### తల్లిదండ్రులను పట్టించుకోని

## ఉద్యోగులపై చర్యలు

- త్వరలోనే చట్టం తీసుకుని వచ్చి వారిని ఆదుకుంటాం
- ఉద్యోగుల జీతాల్లో కోత విధించి తల్లిదండ్రులకు అందజేస్తాం
- త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి
- గ్రూప-2 అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందచేసిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,అక్టోబర్18 (అక్షరగళం): నిస్సహాయకులకు సహాయం అందించడమే మన బాధ్యత అని గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. తల్లిదండ్రులు, పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత.. మీరందరూ అందుకు అంకితమవుతారని పూర్తి విశ్వాసం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యోగార్థులు ఎవరైనా తల్లిదండ్రులను పట్టించుకోకపోతే .. మీ జీతంలో 10 నుంచి 15శాతం కోత విధించి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తానని అన్నారు. ఒకటో తేదీ మీ జీతం ఎలా వస్తుందో.. అలాగే మీ తల్లిదండ్రుల అకౌంట్‌లో ఒకటో తేదీన పడుతుంది. దీని కోసం త్వరలో చట్టం తీసుకొస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. హైదరాబాద్ శిల్ప కళావేదికలో జరిగిన



### ప్రశాంతంగా

## బీసీ బంద్

- ర్యాలీలు..రాస్తారోకోలతో ఆందోళన
- బస్ డిపోల ముందు నేతల బైఠాయింపు
- బస్సుల బంద్‌తో ప్రయాణికుల ఇబ్బంది
- బంద్‌లో పాల్గొన్న రాజకీయ పార్టీల నేతలు
- అంబర్‌పేటలో కిందపడ్డ హన్మంతరావు

హైదరాబాద్,అక్టోబర్18(అక్షరగళం): బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ ఐకాస చేపట్టిన బంద్ తెలంగాణవ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయి. అయితే బస్సుల బందుతో ప్రయాణి కులు ఇబ్బంది పడ్డారు. గ్రామాలకు వెళ్లాలనుకున్న వారు ఇబ్బందులు పడ్డారు. దీంతో బంద్ పట్ల వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బంద్‌కు మద్దతుగా బీసీ సంఘాలు నిరసన చేపట్టాయి. జిల్లా కేంద్రాల్లోని ఆర్టీసీ డిపోల ముందు బీసీ సంఘాలు ఆందోళనకు దిగాయి. డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా ఎక్కడికక్కడ నేతలు అడ్డుకుంటున్నారు. బంద్‌లో పాల్గొని దుకాణాలు, వ్యాపార సంస్థలు మద్దతు తెలుపుతున్నాయి. బంద్ కారణంగా హైదరాబాద్‌లో పలు చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. ఉప్పల్, చెంగిచర్ల డిపోల నుంచి బస్సులు బయటకు రాకుండా నేతలు అడ్డుకున్నారు. కూకట్‌పల్లి బస్ డిపోలో దాదాపు 125 ఆర్టీసీ బస్సులు నిలిచిపోవడంతో ప్రజా రవాణా పూర్తిగా స్తంభించిపోయింది. బంద్ కారణంగా రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బీసీ బంద్ నేపథ్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. దిల్‌సుఖ్‌నగర్‌లోని ఆర్టీసీ బస్ డిపోల ఎదుట, రోడ్లపై నేతలు మిగతా.. 2లో

## బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

- అందరి ఆమోదంతోనే ముందుకు సాగుతాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి




ఖమ్మం,అక్టోబర్ 18(అక్షరగళం): కులగణన ఆధారంగా బీసీల రిజర్వేషన్ల కోసం శాసనసభలో అన్ని పార్టీల ఆమోదం తీసుకొని హైకోర్టు, సుప్రీంకోర్టు ద్వారా న్యాయం కోసం ముందుకెళ్లామని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. సత్తుపల్లిలో చేపట్టిన బీసీ బంద్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల మనోభావాలకు తగ్గట్టుగా రాజ్యాంగబద్ధంగా అందరికీ మిగతా.. 2లో

### కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## పునరుద్ధరణ చేస్తాం

- సరైన సమయంలో దీనిపై నిర్ణయం తీసుకుంటాం
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడి



పాట్నా,అక్టోబర్ 18(అక్షరగళం): జమ్మూ కశ్మీర్ కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ పై సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా తెలిపారు. కేంద్ర పాలిత ప్రాంతైన లద్దాఖ్ విషయంలోనూ ప్రజలు లేవనెత్తిన డిమాండ్లపై కూడా 'మంచి తీర్మానం' చేస్తామని హామీ ఇచ్చారు. పాట్నాలో శనివారంనాడు జరిగిన మిగతా.. 2లో

### బీసీ బిల్లు కోసం త్వరలో

## మోడీని కలుస్తాం: పిసిసి చీఫ్



హైదరాబాద్,అక్టోబర్ 18(అక్షరగళం): బీసీ బంద్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అంబర్‌పేట్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బంద్ విజయ వంతమైందని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారని తెలిపారు.బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధి ఏ పార్టీకి లేదు. కుల సర్వే చేశాం. జీవో ఇచ్చాం. బీసీ బిల్లుకు ఆమోదం తెలపాలని త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ప్రధాని మోదీని కలుస్తాం. ప్రభుత్వ పరంగా 42 శాతంతోఎన్నికలకు వెళ్లాలని చూస్తున్నాం.



### తెలంగాణ ఉద్యమ తరహాలో

## పోరాటం

- అప్పుడే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం
- బంద్‌లో పాల్గొన్న ఎంపి ఈటెల రాజేందర్

హైదరాబాద్,అక్టోబర్18(అక్షరగళం): తెలంగాణ రాష్ట్రం ఎలా సాధ్యమైందో బీసీ రాజ్యాధికారం కూడా అలాగే సాధ్యం అవుతుందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆశయాన్ని ముద్దాడే వరకు ఐక్యంగా ఉద్యమాలు చేద్దామని బీసీ వర్గానికి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని జూబ్లీ బస్ స్టేషన్, సికింద్రాబాద్ లో బీసీల బంద్ లో ఈటెల పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలిపిం దని చెప్పారు. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద 'తెలంగాణ బంద్‌లో పాల్గొని మద్దతు తెలిపినట్లు వివరించారు. బీసీ రిజర్వేషన్ అమలు కాదని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో మిగతా.. 2లో

### తెలంగాణ ఉద్యమతరహాలో

## బిసి ఉద్యమం

- రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్‌కు మద్దతు ఇవ్వడం వింత
- ఆటోలతో ర్యాలీ నిర్వహించిన జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,అక్టోబర్ 18(అక్షరగళం): తెలంగాణ ఉద్యమం మాదిరిగా మరో బీసీ ఉద్యమాన్ని చేపడతామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బీసీల బంద్‌కు మద్దతుగా ఆటోలతో ర్యాలీగా బయల్దేరి హైదరాబాద్ లోని ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి మాట్లాడారు. గంటపాటు ఖైరతాబాద్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి బీసీ



రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిడ్డలు తమకు రిజర్వేషన్లు కావాలని కోరుతున్నారని.. రిజర్వేషన్లు ఇచ్చే పార్టీలే బంద్ కు మద్దతు ప్రకటించటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. దొంగ జీవోలు ఇచ్చిన కాంగ్రెస్, బీసీ బిల్లును పాస్ చేయించాల్సిన బీజేపీలు బంద్ కు మద్దతు పేరుతో డ్రామాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హంతకులే వచ్చి నివాళులు అర్పించినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీసీ బిడ్డలను పదే పదే మోసం చేస్తున్నారని.. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బీసీలను మోసం మిగతా.. 2లో

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

**పాక్ కు మరోమారు రాజ్‌నాథ్ హెచ్చరిక**



లక్నో,అక్టోబర్18(అక్షరగళం): పాక్ గతాన్ని మరచి ప్రేలాపనలు పేలితో చావుదెబ్బ తప్పదని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు హెచ్చరికలు చేశారు. ఆపరేషన్ సింధూరంను మరచిపోయి మాట్లాడొద్దని హెచ్చరించారు. పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ రేంజ్‌లోనే ఉందని గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్ ట్రైలర్ మాత్రమేనని మరోమారు దాయాది పాక్‌ని హెచ్చరించారు. బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి అప్పగించిన నేపథ్యంలో శనివారం మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర్‌ప్రదేశ్ మిగతా.. 2లో

### పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో

## బండి పర్యటన

- సరిహద్దు గ్రామాల్లో వరదబాధితులకు పరామర్శ
- వారిని ఆదుకుంటామని మంత్రి హామీ



చండీఘడ్,అక్టోబర్ 18 (అక్షరగళం): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పంజాబ్ రాష్ట్రంలోని భారత్-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో పర్య టిస్తున్నారు. రెండ్రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం పంజాబ్ లోని అమృత్‌సర్ విచ్చేసిన కేంద్ర మంత్రి శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు గురుదాస్ పూర్ జిల్లాలోని భారత సరిహద్దుకు ఆనుకుని ఉన్న గ్రామాలను సందర్శించారు. ఇటీవల వచ్చిన భారీ వరదల పంజాబ్ రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపు 23 జిల్లాలు వరద ప్రభావిత మయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,097 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. 3,88,092 మంది ప్రజలు వరదలవల్ల నష్టపోయారు. 56 మంది మరణించారు. 5 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇదులో దాదాపు 3 లక్షల ఎకరాల పంట పూర్తిగా దెబ్బతిన్నది. భారీగా ఆస్తి, పశు సంపద నష్టం సంభవించింది. 10 వేలకు పైగా ఇండ్లు ధ్వంసమయ్యాయి. రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిగతా.. 2లో



## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో ప్రజలకు బాగా తెలుసు

- అవినీతి, అక్రమాలు కప్పిపుంచుకుంటే పోవు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన శ్రీధర్ బాబు

హైదరాబాద్,అక్టోబర్ 18(అక్షరగళం): దండుపాళ్యం పాలన ఎవరిదో అందరికీ తెలుసని, అధికారంలేదన్న అసహనంతో కేబినెట్‌పై నిరాధార మిగతా.. 2లో

## దండుపాళ్యం బ్యాచ్ ఎవరిదో
# ప్రజలకు బాగా తెలుసు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతర్గత కుమ్ములాటలు కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై కట్టుకథలు అల్లి ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గత పాలనా వైఫల్యాలను దాచేందుకు మైండ్ గేమ్ ఆడుతున్నారని తెలిపారు. అవినీతి, అక్రమాలతో రాజ్యమేలిన వారు ఇప్పుడు మాపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇలా విమర్శలు చేసి, అవినీతి, అక్రమాలను దాచుకోలేరని గట్టిగా హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ మంత్రులందరిదీ ఒకటే జెండా, ఒకటే అజెండా అని, గత 20 నెలల్లో రాష్ట్రానికి రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని శ్రీధర్ బాబు గుర్తు చేశారు. తమ పాలన అభివృద్ధే లక్ష్యంగా నడుస్తుందని, ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణకు రావడం తమ కృషికి నిదర్శనమని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోని అంతర్గత కుమ్ములాటల్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై బురద చల్లడం మానాలని హితవు పలికారు. విజ్ఞులైన ప్రజలు మీ మైండ్ గేమ్‌లను నమ్మరని గుర్తుంచు కోవాలని, రాజకీయాలను పక్కన పెట్టి రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి చేశారు. గత ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో రూ.12, 864 కోట్ల ఎఫ్‌డీఐలు తెలంగాణకు వచ్చాయన్నారు. 33 శాతం పెరుగుదలతో దేశంలో టాప్ 3 అర్బన్ ఎఫ్‌డీఐ కేంద్రాల్లో హైదరాబాద్ ఉందని తెలిపారు. పరిశ్రమల జీఎస్‌వీఏ రూ.2.77 లక్షల కోట్లకు పెరిగిందని, ఇది జాతీయ సగటు కంటే ఎక్కువని పేర్కొన్నారు. ఇవన్నీ పట్టించుకోకుండా విమర్శలు చేస్తున్న హరీష్ రావు తదితరుల తీరుపై శ్రీధర్ బాబు మండిపడ్డారు. పదేళ్లలో చేయలేని ఎన్నో పనులను ఈ రెండేళ్ల స్వల్ప కాలంలో తాము చేసి చూపామని అన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో దేశంలో కొనుగోళ్ల జోరు

(మొదటి పేజీ తరువాయి)

పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకు వచ్చారన్నారు.

జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది

దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్ల తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.

# పంజాబ్‌లోని పాక్ సరిహద్దుల్లో బండి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు పంజాబ్‌లో వరదలతో గురుదాస్ పూర్ జిల్లా అత్యధికంగా నష్టపోయింది. ఈ జిల్లాలో 329 గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. ఈ ఒక్క జిల్లాలోనే 1.45 వేల మంది ప్రజలు నిరాశ్రయుల య్యారు. 87 వేల 569 ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురుదాస్ పూర్ జిల్లాలో పర్యటించారు. ప్రధానంగా ఈ జిల్లా భారత-పాకిస్తాన్ సరిహద్దులో ఉన్న 11 గ్రామాలను సందర్శించారు. డేరాబాబాద్ నానక్ ప్రాంతంలోని నంగ్లీ, ఘనియక్ బేట్, గురుచుక్, సముిరాయ్, తపాలా, రన్ సేక్ తల్లాన్, డాబుర్జీ, ధర్, రహమద్ బాద్, మమ్రాలా, నబీ నగర్, బరై గ్రామాలు ఇందులో ఉన్నాయి. తొలుత నంగ్లీ గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామం పూర్తిగాట బీఎస్ఎఫ్ అధికారుల పహారాలో ఉంది. వరదలవల్ల ఈ గ్రామ ప్రజల ఇండ్లల్లోకి దాదాపు 20 అడుగుల మేరకు నీళ్లు వచ్చాయని, బాధితులందరికీ సురక్షితంగా పునరావాసా కేంద్రాలకు తరలించి భోజన, వసతిసహా కనీస సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఈ సదర్భంగా బీఎస్ఎఫ్ అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు వివరించారు. వారితో కలిసి దేశ సరిహద్దు ఫెన్సింగ్ వరకు వెళ్లారు. ఆ ప్రాంతంలో జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బైనాక్యులర్స్ ద్వారా వరద ముంపు దృశ్యాలను వీక్షించారు. ఫెన్సింగ్ అవతలి వైపు పాకిస్తాన్ సైనికులు ఎవరూ కన్పించకపోవడంతో ఇదే విషయాన్ని బీఎస్ఎఫ్ సిబ్బందిని అడిగారు. వరదలు రావడంతో సరిహద్దుకు ఆవతల గస్తీ కాస్తున్న పాకిస్తాన్ సైనికులు పత్తా లేకుండా పోయారని తెలిపారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ వానలు, వరదలను లెక్క చేయకుండా నిరంతరం గస్తీ కాయడమే కాకుండా బాధితులను రక్షిస్తూ వారికి అన్ని విధాలా అండగా ఉన్న బీఎస్ఎఫ్ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సిబ్బందితో ముచ్చటించారు. వారి ధైర్యసాహసాలు, త్యాగాలను కొనియాడారు. వారితో కలిసి సెల్ఫీ దిగారు. అనంతరం నంగ్లీ గ్రామ రైతులను కలిశారు. వారి బాధలను విన్నారు. అక్కడి నుండి నేరుగా గురుచుక్ వెళ్లారు. రావి నది వరదలతో ఆ గ్రామంలోని పంటలన్నీ పూర్తిగా ధ్వంసమవడమే కాకుండా కిలోమీటర్ల మేరకు ఆ భూముల్లో మేటలు వేసి సాగుకు పనికి రాకుండా పోయిన దృశ్యాలను చూశారు. గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వారు పడుతున్న బాధలను, జరిగిన నష్టాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు, అధికారులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారా? లేదా? అని అడిగితే 'ఒక్క మంత్రి, అధికారి కానీ ఇంతవరకు తమ గ్రామంలోకి అడుగు పెట్టలేదని స్థానిక రైతులు వాపోయారు. ఈ గ్రామంలో పర్యటిస్తున్న తొలి మంత్రి మీరేనని, కేంద్రమే ఆదుకోవాలని మొరపెట్టుకున్నారు. రెండేళ్లపాటు పంటలు సాగు చేసుకోవడానికి కూడా భూములు పనికిరావని, అన్ని విధాలా సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి పర్యటించిన ఇతర గ్రామాల్లోనూ ప్రజలంతా దాదాపు ఇదే బాధను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా గురుచుర్, సమురయ్, ఘనియక్ బేట్, రన్ సేక్ తల్లాన్ గ్రామాల ప్రజలతో కేంద్ర మంత్రి మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని వరద బాధితులకు నెలకు సరిపడా బియ్యం, పప్పు, మసాలా దినుసులతో కూడిన 'మోడీ కిట్ల'ను కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వయంగా అందజేశారు. అనంతరం ఆయా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వరద ముంపు బాధితులు తీవ్రమైన కష్టాల్లో ఉన్న విషయాన్ని కేంద్రం గుర్తించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాలతోనే పంజాబ్ ప్రజలకు భరోసా ఇచ్చేందుకే తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. అన్నదాతలెవరూ ఆందోళన చెందవద్దన్నారు. నష్టపోయిన పంజాబ్ రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.1600 కోట్ల తక్షణ సాయం విడుదల చేసినట్లు తెలిపారు.ఇవిగాకుండా రూ.1200 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులు సైతం రాష్ట్రం వద్దే ఉన్నాయని గుర్తు చేశారు. వరదల్లో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఆస్థి, పంట, ఇతరత్రా నష్టాలపైనా పూర్తి నివేదిక వచ్చాక ప్రజలకు తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

నిరాశ్రయులకు తక్షణ సాయంగా బియ్యం, పప్పు, ఉప్పు, మసాల దినుసులతో కూడిన 'మోడీ కిట్స్' ను అందిస్తున్నట్లు తెలిపారు. వరదలవల్ల పంజాబ్ కు ముఖ్యంగా గురుదాస్ పూర్ జిల్లాకు జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రినరేంద్రమోడీకి నివేదించబోతున్నట్లు పేర్కొన్నారు. కష్టకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమ న్నారు. అయినప్పటికీ పంజాబ్ ప్రజలు ఆధైర్యపడొద్దని, ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. మోడీ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, మోడీ ఆదేశాల మేరకు ఆ భరోసా ఇచ్చేందుకే తాను పంజాబ్‌కు విచ్చేసినట్లు వివరించారు.

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా
# పునరుద్ధరణ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

మీడియా కాంక్లేవ్‌లో హోం మంత్రి మాట్లాడుతూ, ఉగ్రవాదం గుప్పిట్లో చిక్కిన జమ్మూకశ్మీర్ 370వ అధికరణ తర్వాత యూటర్న్ తీసుకుందని, గత తొమ్మిది నెలల్లో లోకల్ టెర్రరిస్ట్ రిక్రూట్‌మెంట్ ఒక్కటి కూడా చోటుచేసుకోలేదని అన్నారు. '1990 నుంచి వేర్పాటువాద చీడపీడల్లో చిక్కుకున్న జమ్ముకశ్మీర్‌లో గుణాత్మకమైన మార్పు వచ్చింది. గతంలో సరిహద్దులకు ఆవల నుంచి టెర్రరిస్టులను పంపాల్సిన అవసరం లేదని పాక్ భావించేది. మన పిల్లల చేతుల్లో ఆయుధాలు ఉంచేది. ఇప్పుడు పరిస్థితి మారింది. జమ్మూకశ్మీర్ ప్రజలంతా తాము దేశంతో ఉన్నామని, యావత్ దేశం తమవెంట ఉందని బలంగా విశ్వసిస్తున్నారు' అని అమిత్‌షా చెప్పారు. మ్మూకశ్మీర్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ జరిగిందని, పంచాయతీలు, మున్సిపాలిటీలతో పాటు అసెంబ్లీకి ఎన్నికలు కూడా జరిగాయని, రాజ్యసభ ఎన్నికలు కూడా త్వరలో జరగను న్నాయని అమిత్‌షా చెప్పారు. తాను సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత కూడా ఇంతవరకూ రాష్ట్ర హోదా పునరుద్ధరణ జరగలేదంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాజకీయ అనివార్యతల వల్ల ఆయన అలా చెప్పి ఉండొచ్చని అన్నారు.

కానీ రాష్ట్ర హోదా పునరుద్ధరణ సరైన సమ యంలో జరుగుతుందని, సీఎంతో కూడా చర్చిస్తామని చెప్పారు. లద్దాఖ్‌లో ఇటీవల జరిగిన ఆందోళనను ప్రస్తావిస్తూ, లెహ్, కార్గిల్ కమిటీలతో కేంద్రం సంభాషణలు జరుపుతోందని చెప్పారు. ప్రజలు ఓర్పుతో ఉండాలని కోరారు. వారి న్యాయపరమైన డిమాండ్లపై మంచి తీర్మానం జరుగుతుందని వివరించారు. సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ విడుదల అవకాశాలపై అడిగినప్పుడు, ప్రజల డిమాండ్లపైనే తాను మాట్లాడుతున్నానని, వ్యక్తుల డిమాండ్ల గురించి కాదని అన్నారు. ఆయనకు (వాంగ్‌చుక్) సంబంధించిన కేసు కోర్టు ముందు ఉందని, సాక్ష్యాల ఆధారంగా కోర్టు నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

## గతాన్ని మరచి మాట్లాడొద్దు

(మొదటి పేజీ తరువాయి)

రాజధాని లక్నోలో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఆయ నతో పాటు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇక్కడ తొలివిడత బ్రహ్మోస్ క్షిపణులను ఉత్పత్తి చేశారు. వాటిని కేంద్ర మంత్రి సైన్యానికి అప్పగించారు. ఈ సందర్భంగా సైన్యం పరాక్రమం, సంసిద్ధతను ప్రశంసించారు. భారత్ వద్ద ఉన్న అధు నాతన క్షిపణి సామర్థ్యాల నుంచి శత్రుదేశం తప్పించుకోలేదని వ్యాఖ్యానించారు. ఇక్కడి బ్రహ్మోస్ బృందం ఒక నెలలోనే రెండుదేశాలతో రూ.4వేల కోట్ల ఒప్పందాలు కుదుర్చుకుంది. రానున్న రోజుల్లో ఇతర దేశాల నుంచి నిపుణులు లక్నోకు తరలివస్తారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ యూనిట్ టర్నోవర్ రూ.3వేల కోట్లు అవుతుంది.

# తల్లిదండ్రులను పట్టించుకోని ఉద్యోగులపై చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమంలో గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపికైన 783 మంది అభ్యర్థులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఎస్ రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్.. చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...శ్రీకాంతాచారి, వేణుగోపాల్‌రెడ్డి, ఈషాన్‌రెడ్డి, యాదయ్య లాంటి యువ విద్యార్థులు తమ జీవితాలను ధారపోసి.. ఆత్మబలిదానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. యూనివర్సిటీల్లో ఉంటూ వేలాది మంది విద్యార్థులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. కానీ, ఆనాటి రాజకీయ పార్టీల నాయకులు.. నీళ్లు, నిధులు, నియామకాలనే నినాదాన్ని, తెలంగాణ ప్రజల బలమైన ఆకాంక్షను ఆయుధంగా మార్చుకొని పదేళ్లు రాష్ట్రంలో అధికారాన్ని చెలాయించారు. కానీ, నిరుద్యోగుల సమస్యలను పట్టించుకోలేదు. వాళ్ల కుటుంబ సభ్యులు, బంధువర్గాన్ని ఆగర్భ శ్రీమంతులు చేయటం కోసమే పదేళ్లు పరిపాలన సాగింది. ప్రజల గురించి ఆలోచించి ఉంటే కాళేశ్వరం..కూలేశ్వరం అయి ఉండేది కాదు. రూ.లక్ష కోట్లతో కట్టిన ఒక ప్రాజెక్టు మూడేళ్లకే కూలిన ఘటన ప్రపంచంలో ఎక్కడా జరగలేదన్నారు. తన ఫామ్‌హౌజ్‌లో ఎకరా పంటపై రూ.కోటి ఆదాయం వస్తుందని ఒక పెద్దాయన చెప్పారు. ఎకరాపై రూ.కోటి ఆదాయం వచ్చే విద్యను యువత, ప్రజలకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలన్నారు. అలాంటి ప్రయోగం రైతులకు చెబితే రైతులంతా బాగుపడేవారు కాదా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇచ్చింది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఈ స్థాయిలో ఉన్నానంటే మీ ఆశీర్వాదాలే కారణం. రూ.3కోట్లు తీసుకుని గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చారని గత పాలకులు ఆరోపణలు చేశారు. పేదింటి బిడ్డలు రూ.3 కోట్లు ఇచ్చి ఉద్యోగం కొనగలరా? కష్టపడి చదివిన వారిని అవమానించేలా మాట్లాడారు. రాజకీయ చౌకబారు విమర్శలు విమర్శలు ఎదుర్కొన్నప్పుడు చాలా ఆవేదన కలిగింది. గతంలో ఎన్నడూ జరగని కులగణన.. కాంగ్రెస్ పోరాటం వల్లే త్వరలో సాధ్యం కానుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అమరుల ఆశయ సాధనపై వాళ్లు ఆలోచన చేసి ఉంటే మీకు ఎనిమిదేళ్ల క్రితమే ఉద్యోగాలు వచ్చేవి. వాళ్ల కుటుంబంలో పదవులు భర్తీ చేసుకున్నారు తప్ప, గ్రూప్ 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వలేదు. పదిహేనేళ్లుగా గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ జరగలేదంటే, ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా? ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేం గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేశాం. గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఇవాళ నియామక పత్రాలను అందిస్తున్నామని సీఎం రేవంత్ అన్నారు. మిమ్మల్ని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములను చేసే బాధ్యత టీజీపీఎస్సీ తీసుకుంది. మీరు.. మేము వేరు కాదు. మీరే మేము.. మేమే మీరు. చీకటి రోజులు పోవాలి.. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని గ్రూప్ 1 విషయంలో సమస్యలన్నింటినీ ఎదుర్కొని నియామక పత్రాలు అందజేశాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. గత పాలకులు ఉద్యోగాల భర్తీని అడ్డుకునేందుకు కేసులు వేసి అక్రమ సంపాదనతో ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా వ్యవస్థతో మాపై బురద జల్లే ప్రయత్నం చేశారు. అలాంటి ఏ వ్యవస్థ మాకు లేదు.. మా వ్యవస్థనే మీరు.. ఆ వ్యవస్థలో మీరే మా కుటుంబ సభ్యులు. ఇప్పటి వరకు మీరు సామాన్యులు.. ఈ రోజు నుంచి మీరు ఆఫీసర్స్. మీ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి రైజింగ్ తెలంగాణ 2047 విజన్ డాక్యుమెంట్ కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే తెలంగాణను అభివృద్ధిలో ఆదర్శంగా నిలపాలి. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. నిస్సహాయులకు సహాయం చేయండి.. పేదలకు అండగా నిలవండి. గత పాలకుల పాపాల పుట్ట పగులుతోంది. వాళ్ల దోపిడీ గురించి మేం చెప్పడం కాదు..వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారు. హాస్టల్స్ లో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయితే వాళ్లు పైశాచిక ఆనందం పొందుతున్నారు. సెంటిమెంట్ తో మళ్లీ అధికారంలోకి రావాలను కుంటున్నారు. అలాంటి వారి పట్ల మీరు జాగ్రత్తగ ఉండాలి. ఎలాంటి ప్రమాద ఘటనలు జరగకుండా, ఫుడ్ పాయిజన్ తో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా చూడాలి. సమర్థవంతంగా పనిచేసి ఆదర్శంగా నిలవాలని కొత్తగా ఉద్యోగాల్లో నియమితులైన వారిని ఉద్దేశించి సిఎం ప్రసంగించారు.




# ప్రశాంతంగా బీసీ బంద్

(మొదటి పేజీ తరువాయి)

బైఠాయించి బస్సులు నడవకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ సహా ఇతర పార్టీల నేతలు, కులసంఘాల నేతలు, కార్యకర్తలు బంద్‌లో పాల్గొన్నారు. బీసీ సంఘాల నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సికింద్రాబాద్‌లో బీసీ బంద్ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణెశ్‌తో కలిసి మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని జూబ్లీ బస్టాండ్ వద్ద జరిగిన ధర్నాలో భాజపా ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఎంజీబీఎస్ వద్ద తెలంగాణ బీసీ ఐకాస నేతలు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో ముందు ధర్నాలో భారత రాష్ట్ర సమితి నేత శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. నిజామాబాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపోల ముందు నేతలు ఆందోళనకు దిగారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాల బంద్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. వరంగల్‌లో పలు బస్టాండ్లు వెలవెలబోయాయి. బంద్‌లో పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బీసీ ఐకాస చేపట్టిన బంద్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా సాగింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాయి. పలు చోట్ల నాయకులు నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. మరోవైపు బంద్‌ను శాంతియుతంగా నిర్వహించుకోవాలని డీజీపీ సూచించడంతో ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగలేదు. హైదరాబాద్ అంబర్‌పేట్ ప్రాంతంలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ.. బీసీ సంఘాల నాయకులు బంద్ చేపట్టారు. ఈ బంద్‌కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. అయితే బంద్ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పార్టీ సీనియర్ నేత వి.హను మంతరావు పాల్గొన్నారు. వి.హనుమంతరావుతో సహా కాంగ్రెస్ నేతలు బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ.. ర్యాలీగా ముందుకు సాగారు. ఈ నేపథ్యంలో ర్యాలీలోవి.హనుమంతరావు ప్లెక్సీ పట్టుకుని నడుస్తుండగా.. అది అడ్డువచ్చి కిందపడిపోయారు.

## బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమన్యాయం జరిగి, రాజ్యాధికారం కల్పించాలనేదే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఉద్దేశమని పేర్కొన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.అందరికీ విద్యా, ఉద్యోగం కల్పించాలనే గొప్ప సామాజిక విప్లవం కోసం రాహుల్ గాంధీ మేనిఫెస్టో రూపొందించారని మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. కొద్ది తేడాతో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాలేక పోయిందని అసహనం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిం చిన ప్రజలకు ఇచ్చిన మాట ప్రకామరమే.. బీసీ రిజర్వేషన్ల కోసం రాజ్యాంగబద్ధంగా ఉన్న అధికారాలతోనే చట్టం చేశామని పేర్కొన్నారు. చట్టబద్ధత ఇవ్వాల్సిన గవర్నర్లు, రాష్ట్రపతి పట్టించుకోవడం లేదని తుమ్మల ఆరోపించారు. న్యాయబద్ధంగా చట్టసభల్లో అమలు చేసిన కూడా సాంకేతిక కారణాలతో బీసీ రిజర్వేషన్ల అమలుకు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలో చట్ట సవరణ ద్వారానే ప్రధానమంత్రి మోదీ బీసీగా కన్వర్ట్ అయ్యారని మంత్రి తుమ్మల తెలిపారు. నరేంద్ర మోదీ కులం బీసీ కాకపోయినా అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఆయన సామాజిక వర్గాన్ని బీసీలో చేర్చిందని పేర్కొన్నారు. బీసీగా ప్రధానమంత్రి స్థానం దక్కించుకున్న మోదీ, తెలంగాణలో బీసీలకు న్యాయం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమతరహాలో
# బిసి ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ బీసీ బిడ్డల పంతం దేశానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూనైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జాగృతి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని.. బీసీ బంద్ ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నట్లు తెలిపారు. బీసీల రిజర్వేషన్లు అమలు చేసేలా టెక్నికల్ గా ప్రభుత్వాలు సరైన వాదనలు వినిపించటం లేదని కవిత విమర్శించారు. ఈ కారణంగానే బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో తీర్పులు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రూల్స్ ప్రకారం జనగణన నిర్వహించలేదని చెప్పారు. జీవో 9 విషయంలో కూడా కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని.. అందుకే కోర్టు జీవో ను కొట్టేసిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఇప్పటికిప్పుడే ఎన్నికలు జరగాల్సినంత తొందర ఏముంది? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, తమిళనాడు లో 5 ఏళ్ల వరకు ఎన్నికలు జరగలేదని.. బీసీలకు రిజర్వేషన్ల అంశం తేలిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ లకు బిల్లులు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వారిని ఇబ్బంది పెడుతోందని ÷ర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాల్సిన పార్టీలు చిత్తశుద్ధిగా పనిచేయాలని తాను డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు.

మానవహారంలో పాల్గొన్న యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ మాట్లాడుతూ.. '78 ఏళ్లుగా బీసీలు రాజ్యాధికారం కోసం కొట్లాడుతున్నారు. కానీ రాజకీయ పార్టీలు బీసీ లను మోసం చేస్తున్నాయి. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామాలు చేస్తోంది. రాష్ట్రపతి వద్ద బిల్లును పాస్ చేయించకుండా బీజేపీ కూడా నాటకాలు ఆడుతోంది. బీఆర్ఎస్ కూడా కులగణన చేయకుండా మోసం చేసింది. జూబ్లీహిల్స్ లో బీసీల ఓట్ల కోసం కాంగ్రెస్ నాటకం చేస్తోంది. ఏ పార్టీ కూడా బీసీలకు మంచి చేయటం లేదు. బీసీలు మూడో ఫ్రంట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. దొంగ మాటలు చెప్పే పార్టీలకు బీసీలంతా బుద్ధి చెప్పే రోజు వస్తుంది. రిజర్వేషన్ల విషయంలో తూతూ మంత్రంగా చేతులు దులుపుకునే ప్రయత్నం చేయవద్దు. బీసీలు మీ చెప్పు చేతల్లో లేరు. మీ పాపాల లెక్కను మేము రాసుకుంటాం. బీసీలను మోసం చేస్తున్న అన్ని పార్టీలకు రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతాం. బీసీల పట్ల మద్దతు ఇవ్వాలని కోరుతున్నాం' అని వ్యాఖ్యానించారు.

## తెలంగాణ ఉద్యమ తరహాలో
# పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారని.. అన్నీ తెలిసినా బీసీలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తమిళనాడు ఒక్కటి మాత్రమే నిజాయితీగా రిజర్వేషన్లు అమలు చేసిందని చెప్పారు. పెరియార్ మొదలు అనేక గొప్ప ఉద్యమాలు జరిగాయని అన్నారు. 21 మంది రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో రెండేళ్లపాటు బీసీల ఆర్థిక, సామాజిక, విద్య అన్ని రంగాలపై సమగ్ర సర్వే చేసి.. ఆ రిపోర్ట్‌తో రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చారని గుర్తు చేశారు. తెలంగాణలోనూ కేసీఆర్ ఒకసారి సర్వే చేసి బీసీ కమిషన్ వేశారని.. ఎన్ని వేసిన నిజాయితీ లేదు కాబట్టి అమలు కాలేదని విమర్శించారు. ప్రభుత్వం కూడా పేరుకు కమిషన్లు వేశారు తప్ప నిజాయితీ లేదని దుయ్యబట్టారు ఈటల. లెక్కలు తీశారు.. కానీ అవన్నీ తప్పుల తడక అని విమర్శించారు. 52 శాతం ఉంటే 42 శాతం అని కాకి లెక్కలు చెప్తున్నారని మండిపడ్డారు. తాను చెప్పేది అబద్ధమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ విసిరారు. తాను మాట్లాడిన మాటలపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని అన్నారు. తామెంత మంది ఉన్నామో.. తమకు అంత కావాలని అన్నారు. యాచించే స్థాయిలో కాదు శాసించే స్థాయిలో బీసీలు ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా.. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఒక్క బీసీ, ఒక ట్రైబల్ ముఖ్యమంత్రి కాలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో బీసీలు 8మంది మంత్రులుండాలని కానీ, ముగ్గురే ఉన్నారని ధ్వజమెత్తారు. ఉన్నా వారికి ఇచ్చిన మంత్రి శాఖలు చిన్నవే అని పేర్కొన్నారు. బీసీల పట్ల మొసలికన్నీరు కాకపోతే నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు బీసీలకు స్థానం కల్పించలేదు? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో బీసీని సీఎం చేస్తానని ప్రకటించిన ప్రధాని మోదీ క్యాబినెట్ లో 27మంది క్షఃఅ మంత్రులు ఉన్నారని గుర్తు చేశారు. బీజేపీ నిజాయితీని ఎవరు శంకించలేరని అన్నారు. మాదిగ రిజర్వేషన్ చేస్తామని మాట ఇచ్చి ప్రధాని అమలు చేశారని గుర్తు చేశారు. తమిళనాడులో ఏ పద్ధతి ప్రకారం చేశారో అదే పద్ధతిలో ఇక్కడ కూడా చెయ్యాలని రేవంత్ సర్కార్ ను డిమాండ్ చేశారు. ఈ బంద్ కి పిలుపు ఇచ్చింది బీసీ జేఏసీ అని.. అనివార్యంగా అన్ని పార్టీలు పాల్గొనాల్సిన పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదని చెప్పారు. బీసీ బంద్ విజయవంతం కావడం తొలిసారని చెప్పుకొచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల స్థానిక సంస్థలలో మాత్రమే కాదు.. చట్టసభల్లోనూ వచ్చే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## సొంత నిర్ణయాలను
# పక్కన పెట్టండి

- ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి
- విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి
- అధికారులకు సీఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన

**హైదరాబాద్,అక్టోబర్ 18(అక్షరగళం):** సొంత నిర్ణయాలను పక్కన పెట్టండి, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా సాగండి..విధి నిర్వహణలో అలసత్వం తగదని గుర్తించండి అంటూ అధికారులకు సిఎం రేవంత్ హెచ్చరిక లాంటి సూచన చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు గడుస్తున్నా.. కొందరు అధికారుల పనితీరులో ఇంకా మార్పు రాలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఎస్ రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో సీఎం రేవంత్ శనివారం సమావేశమయ్యారు. కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకా పాతపద్ధతిలోనే పోతామంటే కుదరదని అన్నారు. అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టిసారించాలని హితవు పలికారు. సొంత నిర్ణయాలతో అధికారులు ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావొద్దని సూచించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని, ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశర చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలన్నారు. కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి. ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలని సీఎం ఆదేశించారు.




తెలుగు దినపత్రిక https://aksharagalam.com
# అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం
తెలంగాణ రౌండప్

## బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

### - సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు వెంకటయ్య



**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఎదుట రాస్తారోకో నిర్వహించారు. సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కానుగుల వెంకటయ్య మాట్లాడుతూ.. బీసీలకు న్యాయం జరగాలంటే కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పిప్పళ్ళ శివశంకర్, నాయకులు గుమ్మడి కురుమయ్య, పుట్టి యాదయ్య, కొట్ర మల్లేష్, కొమ్ము చెన్నయ్య, జినుకుంట్ల దైవానందం, బట్టు పర్వతాలు, తొగరి పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణ నాయక్‌కు పితృ వియోగం


**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):**
ఆదివాసి రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్ కు పితృవియోగం కలిగింది. కృష్ణ నాయక్ తండ్రి వి. వెంకటయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. వెంకటయ్య మృతదేహానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. కృష్ణ నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం కల్పించారు. అండగా ఉంటా అధైర్య పడొద్దని భరోసనిచ్చారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ ఛైర్మన్ గుర్రం కేశవులు, అబ్దుల్ ఖాదర్, రాగ్య నాయక్, కరీం, కుమార్ గౌడ్, అబ్దుల్ అలీమ్, నాజర్ తదితరులు ఉన్నారు.

## బీసీ బందుకు మద్దతు తెలియజేసిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి

**కూకట్పల్లి, అక్టోబర్ 18 (అక్షర గళం):**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదని టిపిసి సి ఉపాధ్యక్షుడు







కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం బీసీ సంఘాలు నిర్వహించిన బందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంగా మద్దతు తెలిపిన తెలిసింది. ఈ మేరకు కూకట్పల్లి నియోజకవర్గంలో బండి రమేష్ గారి ఆధ్వర్యంలో మూసాపేట్ లోని మున్సిపల్ కార్యాలయం నుంచి కూకట్పల్లి వై జంక్షన్ వరకు పార్టీ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి బీసీ సంఘాలు వర్ధిల్లాలి, బీసీల ఐక్యత వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ బంద్ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీల సైతం పాల్గొని పూర్తి మద్దతు పలికాయి.

## బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి


**కీసర, అక్టోబర్ 18,(అక్షర గళం):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం చౌరస్తాలో ఎదుట రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
"బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటినుంచీ కట్టుబడి ఉంది. మేము మా



వంతు కృషిని పూర్తిగా చేశాం. ఇకపై బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందేలా, ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు రాములు, ప్రధాన కార్యదర్శి ఈగ రాజు ముదిరాజ్,కార్యనిర్వాహక అధ్యక్షులు పి రంగయ్య,ఎమ్ డి ఇబ్రహీం,సహాయ కార్యదర్శి ఎస్ మహేష్ శెట్టి,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కోడి వ్యర్ధాలను తరలిస్తున్న వ్యక్తికి 18 వేల జరిమానా

**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):** ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి చేటు తెచ్చే కోడి వ్యర్థాలను తరలిస్తున్న వ్యక్తి వాహనాన్ని మున్సిపల్ అధికారులు పట్టుకున్నారు. స్థానికుల సమాచారం మేరకు ఆమనగల్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ శనివారం అంజద్ అనే వ్యక్తి వాహనాన్ని పట్టుకొని 18 వేల జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ శంకర్ నాయక్ మాట్లా డుతూ.. పర్యావరణానికి, ప్రజారోగ్యానికి హానికరంగా ఉన్న నిషేధిత కోడి వ్యర్థాలను ఉపయోగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది రామకృష్ణ, మహబూబ్, గోపాల్, చిట్టిబాబు ఉన్నారు.



# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తాం

### - మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):**
కామారెడ్డి డిక్లరేషను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. బీసీ ఐక్య వేదిక రాష్ట్ర పిలుపు మేరకు శనివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రశాంతంగా బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు ప్రకటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. ఈ బిల్లుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుపడుతూ కాంగ్రెస్ పైన బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చే కమిట్ మెంట్ తమకు ఉందన్నారు.

అధికారంలో ఉండి కూడా బంద్ లో పాల్గొన్నామని మంత్రి జూపల్లి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాల పక్షాన ఉంటుందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ పై బీఆర్ఎస్ అనవసర ఆరోపణలు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో ముగ్గురు బీసీ మంత్రులు ఉన్నా కూడా 50 శాతం రిజర్వేషన్లు చాలని ఎన్నికలకు పోయిన మీరా తమ గురించి మాట్లాడేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు తమపై ఆబండాలు వేసి పబ్బం గడుపుతున్నారని ఫైర్ అయ్యారు. ఎవ్వరు ఎన్ని ఆరోపణలు చేసినా.. అసత్య ప్రచారాలు చేసినా 42 శాతం బీసీ రిజర్వేషన్ ఇచ్చి తీరుతమన్నారు. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు అవ్వారి శివలింగం, చుక్క అల్లాజీ గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, భీమనపల్లి దుర్గయ్య, చెక్కల లక్ష్మణ్, ఎంగలి బాలకృష్ణయ్య, నాగిళ్ల జగన్, గాజుల శ్రీనివాసులు, తల్లోజు రామకృష్ణ, గోల్డ్ రామ్, వరికుప్పల గణేష్, బుచ్చయ్య, కొట్ర వెంకటేష్, దూసుకుంటి యాదయ్య, ఆనంద్, కుమార్ గౌడ్, నరసింహా, శంకర్, గణేష్, ఖాదర్ ఖాద్రి, బాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.





# బీజేపీ ఆధ్వర్యంలో నాగారం బంద్ ప్రశాంతం

### బిసి రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేసి, బీసీలను జనాభా ప్రతిపతికన రిజర్వేషన్లు కల్పించాలి.. నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి

**కీసర,అక్టోబర్ 18,(అక్షర గళం):**
మేమెంతో మాకంత అనే నినాదంతో బిసి రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేసి,బీసీలను జనాభా ప్రతిపతికన రిజర్వేషన్లు కల్పించాలని శనివారం నాగారం మున్సిపల్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. నాగారం పట్టణం బంద్ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డితో పాటు స్థానిక వ్యాపారులు, స్థానిక ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి,స్వచ్ఛందంగా బిసి రిజర్వేషన్లకు సమ్మతం తెలైపారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రాజ్యాధికారాన్ని కనుమరుగు చేసే ప్రక్రియలో నిమగ్నం అయ్యిందని,క్యాబినెట్ కూర్పు చేసి సగానికిపైన మంత్రిత్వ శాఖలు బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పొమ్మనలేక పొగబెడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేసినట్టు చేసి, వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేయించి బీసీలను అన్యాయం చేస్తుందని తెలిపారు. మోసపూరిత వాగ్దానాల తో గద్దెనెక్కి 22 నెలలు కావస్తున్న 420 హామీలను ఏ ఒక్కటి సంపూర్ణంగా అమలు చేయని కాంగ్రెస్ పార్టీ బీసీ సంఘాలను మూసపూరితంగా మభ్యపెట్టి సాధ్యం కాదని తెలిసిన గౌరవ కోర్టులను కూడా అవమానించే రీతిలో రాష్ట్ర హైకోర్టుని అలాగే సుప్రీంకోర్టులో కూడా పిటీషన్ కొట్టేశారంటే బీసీ సంఘాలతో ఎంత చలగాటమాడుతుందో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారు అని అన్నారు. ఈ బందు కాంగ్రెస్ పార్టీ పతనానికి నాంది పలుకుతుందని బీసీ సంఘాలు హెచ్చరికలతో ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్,రామక్కపేట రవీందర్ రెడ్డి,నక్క కిషోర్ గౌడ్,ముద్రగణం శ్రీనివాస్,సతీష్ రెడ్డి,జూపల్లి నరేష్,వెంకటేశ్వరరావు,రమేష్,సతీష్,బీజేపీ కార్యకర్తలు,మున్సిపల్ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.





# బీసీలు ఈ దేశ సామాజిక,ఆర్థిక బలానికి వెన్నెముక

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18, (అక్షర గళం):**
బీసీలు ఈ దేశ సామాజిక,ఆర్థిక బలానికి వెన్నెముక అని,వారిని సమాన హక్కులు,అవకాశాలు కల్పించకపోతే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం కాదు అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో,టీపీసీసీ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్,ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హుడా కేఫ్ గంగారాం రాజీవ్ గాంధీ విగ్రహం నుండి చందానగర్ అంబేద్కర్ విగ్రహం వరకు ఎంబిసీ డెవలప్మెంట్ కార్పొరేటర్ చైర్మన్ జెరిపేటి జైపాల్,కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,దొడ్ల వెంకటేష్ గౌడ్ , పూజిత గౌడ్ లు పాల్గొన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ సమాజ అభ్యున్నతికి కట్టుబడి ఉందని" అన్నారు. బీసీ రిజర్వే షన్లను పెంచాలని,ప్రభుత్వ ఉద్యోగాలు,విద్యా రంగంలో బీసీలకు సముచిత భాగస్వామ్యం ఇవ్వాలన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు,వర్గీకరణ (వర్గీకరణ) అమలు చేసి రాజకీయాల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లతో తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,బిసి సంఘం నాయకులు మాజీ కౌన్సిలర్ రామస్వామి యాదవ్,రాష్ట్ర సాగర సంఘం అధ్యక్షులు శేఖర్ సాగర్,అనిల్ కుమార్ యాదవ్,మహిపాల్ యాదవ్, లక్ష్మీనారాయణ గౌడ్, మైనారిటీ చైర్మన్ అజీమ్,డివిజన్ అధ్యక్షులు బాష్పాక యాదగిరి,మారెళ్ల శ్రీనివాస్,గిరి బాబు,ఆలీ,జహంగీర్, నగేష్ నాయక్,వీరేందర్ గౌడ్,మన్నేపల్లి సాంబశివ రావు,కట్ల శేఖర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు,కరుణాకర్ గౌడ్,పట్వారీ శశిధర్, యలమంచి ఉదయ్ కిరణ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జాకీర్,సౌందర్య రాజన్,శేఖర్ ముదిరాజ్,రవి కుమార్, దయాకర్ యాదవ్,హరికృష్ణ, రామకృష్ణ, ప్రసాద్,సురేష్ గౌడ్, గఫూర్, డిసీసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి అభిషేక్ గౌడ్,రాంచందర్ యాదవ్, సాజిద్, ఇస్మాయిల్, నవాజ్, జావేద్, గంగల గణేష్ నాయక్, కృష్ణ గౌడ్,సంగారెడ్డి,ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మణ్,తిరుపతి, కావూరి ప్రసాద్, లక్ష్మీనారాయణ, మోహన్ రెడ్డి,ఒబీసీ హరి కిషన్,అయాజ్ ఖాన్, ప్రభాకర్, మల్లేష్, విఘ్నేశ్వర్ రెడ్డి,ధర్మ రెడ్డి, కవిరాజ్, శివ,నర్సింగ్ రావు,నర్సింహ గౌడ్,మహిళా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు భాగ్యలక్ష్మి, శ్రీదేవి,డిసిసి ఉపాధ్యక్షురాలు కల్పన ఏకాంత్ గౌడ్,మహిళా నాయకులు భాష్పక నాగమణి,లక్ష్మి,అనిత, శశిరేఖ,శ్రీజ రెడ్డి, జయ, సావిత్రి, పద్మిని, బీసీ సంఘం నాయ కులు, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయ కులు,శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, లేబర్ సెల్ నాయకులు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు,సోదరీమణులు,యువ నాయ కులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యుఐ నాయకులు, సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్దండ మండల బిజెపి పార్టీ బీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా బండ శ్రీశైలం ఎన్నిక



**వెల్దండ, అక్టోబర్ 18 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన బండ శ్రీశైలంను వెల్దండ మండల బీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు వెల్దండ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కురుమిద్ద యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, అభివృద్ధిని,ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేస్తానని అన్నారు. త్వరలో తెలంగాణలో రానున్నది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

**వెల్దండ అక్టోబర్ 18 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని రాచూరు తండాకు చెందిన వర్త్యావత్ ఫకీరకు చెందిన ఎద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై శనివారం ఉదయం 7:30 నిమిషాల సమయంలో మృతి చెందడం జరిగింది. బాధితుడి వివరాల ప్రకారం వ్యవసాయ పొలంలో కరెంటు వైర్లు తగలడంతో విద్యుత్ షాక్ తగిలి ఎద్దు





అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది అని అన్నారు ఎద్దు విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుందని రైతు అన్నారు

## బీసీ బంద్‌కు మద్దతుగా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 18, (అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర బిసి బంధ్ లో భాగంగా ఆల్విన్ కాలనీ జలకన్య హోటల్ వద్ద ఆల్విన్ కాలనీ, వివేకానందనగర్ డివిజన్ పరిధిలో బిసి జేఏసి ఆధ్వర్యంలో నాయకులు జిల్లా గణేశ్ నేత కుమార్ యాదవ్, అమ్రేష్ గౌడ్ అద్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు నివాళ్లు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీగా బయలుదేరి ఎలమ్మబండ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహానికీ పూలమాల వేసి మహంకాళి నగర్ సర్కిల్ లో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కి బీసీ న్యాయబద్ధమైన హక్కు వినతిపత్రం ఇచ్చి తదనంతరం వివేకానందనగర్



మెయిన్ రోడ్డులో బీసీ రిజర్వేషన్ తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరిచిన నలభైరెండు శాతం అమలు అయ్యే విధంగా అన్ని పార్టీలు చొరవ చూపేవిధంగా చర్యలు కొనసాగాలనిబీసీ బంద్‌కు మద్దతు తెలుపుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

## విజయవంతంగా ముగిసిన బీసీ బంద్

**కీసర,అక్టోబర్ 18 (అక్షర గళం):** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల పిలుపుతో బీసీ బంద్ నిర్వహించారు.తెలంగాణలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో ఈ రిజర్వేషన్ స్థాయి కల్పించాలని వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.బీసీ రిజర్వేషన్ కోసం బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కేసీఆర్,మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి బందు ప్రకటించిన నేపథ్యంలో శనివారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని బండ్లగూడలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వివిధ సంఘం నాయకులు బీసీ బంద్ సంపూర్ణ మద్దతు తెలిపారు.

బండ్లగూడలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ... బంద్ విజయవంతమైందని, బీసీలకు



తగిన హక్కులు అందే వరకు పోరాటం కొనసాగుతుందని" తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ భూక్యా నాను నాయక్,మాజి వార్డు సభ్యులు కొత్త భాస్కర్ గౌడ్,తెలంగాణ ఉద్యమా కారులు నాగయా పల్లి శ్రీనివాస్,లింగాల కనకయ్య, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 18, (అక్షర గళం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక నామినేషన్ల కార్యక్రమంలో భాగంగా శనివారం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కి తమ మద్దతును తెలియజేస్తూ నామినేషన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని ప్రతీ పేదవారికి సంక్షేమ పథకాలు అందాలన్నా, నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.




# బీసీలపై బీజేపీ,కేంద్ర ప్రభుత్వ ద్వంద వైఖరి నశించాలి

### బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18, (అక్షర గళం):**

బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ, ఉపాధిలో 42శాతం రిజర్వేషన్ కలిపించాలని, బీసీ జేఏసీ, సీపీఐ, సిపిఎం, వామపక్షల పార్టీలు బీసీ ఫర్ జస్టిస్ తెలంగాణ బంద్ లో భాగంగా బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్ మూడు కోతుల చౌరస్తా నుండి ప్రగతి నగర్ కమాన్ మీదిగా మూడు కోతుల చౌరస్తా వరకు సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి తెలంగాణ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్, సిపిఎం మండల నాయకులు ఎం.చంద్ర శేఖర్ అధ్యక్షత వహించగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె. యేసు రత్నం, సీపీఎం జిల్లా నాయకులు వెంకట రామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



అనంతరం వారు మాట్లాడుతూ 1970 దశకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల పోరాటాలు ఉదృతంగా కొనసాగుతున్న సమయంలో పెరియార్ రామస్వామి, జయప్రకాష్ నారాయణ లాంటి అనేక మంది మేధావులు అనేక పోరాటాలు నిర్వహించారు అని గుర్తు చేశారు. అనంతరం 1979లో బీసీల సామజిక, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి కోసం మండల కమిషన్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దానిని జీర్ణించుకొని కొంత మంది మతోన్మాద శక్తులు మండల కమిషన్ కు వ్యతిరేకంగా కమండల్ ఉద్యమని తీసువచ్చి, ఆనాడు బీసీ లకు అన్యాయం చేశారు అని గుర్తు చేశారు. అప్పుడు పోరాటాల వల్ల తమిళనాడు రాష్టంలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు అయినా, బీసీ ద్రోహులు ఇది భారత దేశ వ్యాప్తంగా అమలు అవుతుంది అనే ఆలోచనతో సుప్రీంకోర్టులో వేయడం వల్ల సుప్రీంకోర్టు మొత్తంగా 50శాతనికి సిజ్ చేసిందని అన్నారు.

అప్పడి నుండి అనేక సార్లు ఆడపదడప బీసీ పోరాటాలు జరుగుతున్న అంతగా చర్చలోకి రాలేదన్నారు. గత కొంత కాలంగా బీసీ పోరాటం ఉదృతంగా కొనసాగుతున్న సమయంలో రాహుల్ గాంధీ బీసీకి మేము అనుకూలం ప్రకటించిన తరువాత బీసీలకు 42శాతం ఇస్తాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి గవర్నర్ కు పంపడం జరిగింది అని అన్నారు. ఇప్పుడు అదే మతోన్మాద, బీజేపీ పార్టీ బీసీ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా కాలయాపన చేస్తుందన్నారు. వెంటనే బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టలన్నారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున బీసీ, ప్రజలను చైతన్యం పరిచి దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేస్తాము అని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, కె. శివ, కె. మల్లయ్య, సీపీఎం నాయకులు వెంకట రాజ్యం, బాల వెంకటేశ్వర్లు , కృష్ణయ్య, శంకర్ రావు, భారత్, లక్ష్మణ్, బాలుపిరు, సంతోష్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.








## రాంపల్లి చౌరస్తాలో బీసీలకు 42% రిజర్వేషన్‌పై సంపూర్ణ బంద్ విజయవంతం

**కీసర, అక్టోబర్ 18, (అక్షర గళం):**

తెలంగాణ బంద్ లో భాగంగా మేమెంతో మాకంతా అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల సాధనకై శనివారం నాగారం మున్సిపల్ పరిధిలని రాంపల్లి చౌరస్తా లో బీసీ ల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్,ర్యాలీ, రోడ్డుపై బైఠాయింపు విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

అన్ని వర్గాల ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయ కులు, యువత, పెద్ద సంఖ్యలో రోడ్లపై వచ్చి బీసీల హక్కుల సాధన కోసం నినాదాలు చేస్తూ బంద్‌ను విజయవంతం చేశారు. అన్ని వర్గాల వారు తమ మద్దతును తెలియజేశారు.ప్రధాన రహదారిపై బైఠాయించి రస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమానికి మద్దతుగా నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీసీలు రాష్ట్రంలో జనాభాలో అత్యధిక వర్గం అయినప్పటికీ రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ఇప్పటికీ వెనుకబడి ఉన్నారనీ, బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదనీ,సామాజిక న్యాయానికి ప్రతీక అని ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల అభివృద్ధి లేకుండా తెలంగాణ అభివృద్ధి అసంపూర్ణమని పేర్కొన్నారు. రాష్ట్ర బంద్ బీసీ వర్గాల ఐక్యతకు చిహ్నంగా నిలిచిందనీ బీసీలు రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్నప్పటికీ రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో ఇంకా వెనుకబడిపోయారనీ,ఈ నేపథ్యంలో 42% రిజర్వేషన్ అమలు బీసీల ఆత్మగౌరవానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి మార్గం చూపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు తీసుకుని రిజర్వేషన్లు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాజి కౌన్సిలర్ లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి,పంగా హరిబాబు,మాజి వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్,బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో సీజ్ చేయబడిన మూడు వాటర్ ప్లాంట్లు అక్రమంగా ప్రారంభం

### చోటామోటా నాయకుల సహకారం

### నకిలీ పత్రాలతో ఫోర్జరీ సంతకాలతో మాయ

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18, (అక్షర గళం):**

కుత్బుల్లాపూర్ మండలంలోని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దూంనగర్ లో గల భగత్ సింగ్ మార్గ్‌లో గణేష్ మండపం స్ట్రీట్‌లో అనధికారికంగా నడుస్తున్న మూడు వాటర్ ప్లాంట్లను మండల రెవెన్యూ కార్యాలయం అధికారులు చట్టపరమైన ప్రక్రియను అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. ఈ వాటర్ ప్లాంట్లు అనుమతులు లేకుండా నడుస్తూ, నీటి నాణ్యత , వినియోగంలో నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని అధికారులు గుర్తించారు. స్థానిక ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా, ఎమ్మార్వో బృందం ఈ ప్లాంట్లను తనిఖీ చేసి, చట్టవిరుద్ధ కార్యకలాపాలను ధృవీకరించిన తర్వాత, వాటిని సీజ్ చేసింది. సీజ్ ప్రక్రియలో ప్లాంట్లలోని సామగ్రి, యంత్రాలు, నీటి సరఫరా కార్యకలాపాలను అధికారికంగా నిలిపివేశారు. అయినప్పటికీ, ఈ మూడు వాటర్ ప్లాంట్ల యజమానులు ఎమ్మార్వో ఆదేశాలను ధిక్కరించి, అధికారులు ఉంచిన సీజ్ ఆంక్షలను అక్రమంగా తొలగించారు. సీజ్ తొలగించిన తర్వాత, వారు బి.ఎస్.మార్గ్, గణేష్ మండపం స్ట్రీట్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా వాటర్ ప్లాంట్లను మళ్లీ నడపడం ప్రారంభించారు. ఇది చట్ట విరుద్ధమే కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలను బహిరంగంగా ఉల్లంఘించారు. యజమానులు స్థానిక నివాసితులు వివిధ ప్రభుత్వ శాఖలకు సమర్పించిన ఫిర్యాదులపై ఉన్న సంతకాలను దుర్వినియోగం చేస్తూ, ఈ అక్రమ వాటర్ ప్లాంట్లను నడపడానికి నివాసితుల అనుమతి ఉన్నట్లు నకిలీ, మోసపూరిత, ఫోర్జరీ లెటర్‌ప్యాడ్‌లు, సంతకాలను ఉపయోగిస్తున్నారు. ఈ నకిలీ పత్రాల ద్వారా, వారు అధికారులను మోసం చేయడానికి ప్రయత్నిస్తూ, తమ చట్ట విరుద్ధ కార్యకలాపాలను సమర్థించుకుంటున్నారు. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే, బి.ఎస్.మార్గ్, మక్దూం నగర్‌లో నివాసం లేని కొందరు స్థానిక నాయకులు ఈ మూడు అక్రమ వాటర్ ప్లాంట్లకు మద్దతు ఇస్తున్నారు. ఈ నాయకుల సమర్థన వల్ల యజమానులు మరింత ధైర్యంగా ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ వాటర్ ప్లాంట్ల వల్ల స్థానిక నివాసితులు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నారు, ఇది వారి రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోందన్నారు. ఈ యజమానులు అక్రమ వాటర్ ప్లాంట్లను నడపడమే కాకుండా, వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ, స్థానిక పరిపాలనా అధికారులను సవాలు చేస్తున్నారు. వారు అధికారుల ఆదేశాలను పట్టించుకోకుండా, బి.ఎస్.మార్గ్, గణేష్ మండపం స్ట్రీట్‌లో నీటి సరఫరా కార్యకలాపాలను కొనసాగిస్తూ, ప్రజా ఆరోగ్యాన్ని , చట్టపరమైన విధానాలను ప్రమాదంలోకి నెట్టివేస్తున్నారు. ఈ పరిస్థితి జగత్‌గిరి గుట్ట, మక్దూం నగర్‌లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. స్థానిక నివాసితులు ఎమ్మార్వో కార్యాలయం ఈ అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి, నకిలీ పత్రాలు, ఫోర్జరీలపై, ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలకు మద్దతు ఇస్తున్న నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






# బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నది బిజెపియే..

### బిఆర్ఎస్ ప్రతి బిల్లుకు ఆమోదం తెలిపింది..

### బిఆర్ఎస్ హయాంలో బీసీలకు 23 శాతమే రిజర్వేషన్లు..

### 42% రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.

### రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

**కల్వకుర్తి, అక్టోబర్ 18(అక్షరగళం):**

తరతరాలుగా వెనకబడిన బీసీలకు ఉద్యోగ విద్య రాజకీయాలలో జనాభానిష్పతి దామాషా పద్ధతి ప్రకారం బీసీలు హక్కులు రావాలని కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో బీసీల నినాదం తీసుకొని కులగణన చేపట్టాలని కాశ్మీర్ టు కన్యాకుమారి దాకా పాదయాత్ర చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బందులో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మంత్రులు క్యాబినెట్లు ఆమోదం తెలిపి గవర్నర్కు గెజిట్ నోట్ ఫైల్ చేసి తదంతరణం గవర్నర్ ఆమోదం పంపిన తర్వాత గవర్నర్ కొద్ది రోజుల తర్వాత గవర్నర్ కొద్ది రోజులు ఉంచుకొని రాష్ట్రపతికి పంపిన తర్వాత నేటికీ బీసీ బిల్లు పెండింగ్లో పెట్టడం జరిగిందని అన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం యావత్ కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మంత్రులు ఎమ్మెల్యేలు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేపట్టినట్లు దేశంలో ఉన్న 100 మంది కాంగ్రెస్ ఎంపీలు వివిధ పార్టీల నాయకులు మద్దతు తెలపడం జరిగిందన్నారు. బీసీల లక్ష్యసాధన కోసం యావత్ భారత దేశంలో మొట్టమొదట తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గడపగడపకు తిరిగి 80,000 మంది ప్రభుత్వ ఉద్యోగులతో గ్రామ గ్రామాన గడపగడపకు జిల్లా మండల వ్యాప్తంగా కులగణన ఫార్మ్ ఇచ్చి ప్రజల సంతకం తోటి మొత్తం జనాభాలో ఏ గ్రామంలో ఏ జిల్లాలో రాష్ట్ర స్థాయిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల లెక్క ప్రకారం వచ్చిన తర్వాత 42% బీసీలకు రిజర్వేషన్ ఇవ్వాలని బీసీ కమిషన్ తో సర్వే చేయించడం చట్టపరంగా శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. చట్టపరంగా కానప్పుడు న్యాయపరంగా కూడా సుప్రీంకోర్టుకు హైకోర్టులకు వెళ్లడం జరిగిందన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని యావత్ ప్రజలు మొత్తం కూడా మెజారిటీగా రిజర్వేషన్లు కావాలని కోరిన తర్వాత సంతకాలు పెట్టిన తర్వాత తీర్మానం చేసిన తర్వాత అవసరమైతే రాజ్యాంగాన్ని సర్దుబాటు చేయాలన్నారు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 120సార్లు రాజ్యాంగంలో మార్పులు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం చట్టభద్రత కల్పించలేదని విమర్శించారు. నిమ్మకు నీరెత్తిన విధంగా కేంద్రం స్పందించడం లేదని మార్పు చేయడానికి ఒప్పుకోవడం లేదని ఆరోపించారు. అవసరం ఉన్నప్పుడు చట్టాన్ని సవరించాలని అన్నారు. బీసీ బిల్లుకు గంట సమయం పట్టదు అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో కేంద్రంలో ఉన్న బిజెపికి అన్ని బిల్లులపై సంపూర్ణ ప్రకటించిన అన్నారు.

బీసీ రిజర్వేషన్లు 23 శాతానికి కుదించింది బిఆర్ఎస్ పార్టీయే అని ఆరోపించారు. బీసీ 42% రిజర్వేషన్కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని రిజర్వేషన్లు సాధించి తీరుతామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బీసీ జేఏసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ ప్రశాంతం

**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):**
రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల పిలుపుతో శనివారం నిర్వహించిన బీసీ బంద్ ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ముగిసింది. బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.

మండల కేంద్రం సహా పరిసర గ్రామాల్లో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప పెద్దగా ఇబ్బంది లేకుండా ప్రజలు సహకరించారు. పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు అందే వరకు పోరాటం కొనసాగుతుందని" తెలిపారు.

మొత్తం మీద బీసీ బంద్ శాంతియుతంగా, విజయవంతంగా ముగిసింది. కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు అవ్వారి శివలింగం, చుక్క అల్లాజీ గౌడ్, చుక్క నిరంజన్ గౌడ్, భీమనపల్లి దుర్గయ్య, చెక్కల లక్ష్మణ్, ఎంగలి బాలకృష్ణయ్య, నాగిళ్ల జగన్, గాజుల శ్రీనివాసులు, తల్లోజు రామకృష్ణ, గోల్డ్ రామ్, వరికుప్పల గణేష్, బుచ్చయ్య, కొట్ర వెంకటేష్, దూసుకుంటి యాదయ్య, ఆనంద్, కుమార్ గౌడ్, నరసింహ, శంకర్, గణేష్, ఖాదర్ ఖాద్రి, బాలు మరియు మాజీ ఏమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, మెకానిక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం

**వెల్దండ, అక్టోబర్ 18 (అక్షర గళం):**
రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల పిలుపుతో శనివారం బీసీ బంద్





నిర్వహించారు తెలంగాణలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని స్థానిక సంస్థలలో విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో ఈ రిజర్వేషన్ స్థాయి కల్పించాలని వంటి డిమాండ్లతో బీసీ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి ఈ బంద్ వెల్దండ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ నాయకులు వివిధ సంఘం నాయకులు బీసీ బంద్ సంపూర్ణ మద్దతు తెలిపారు

వెల్దండ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప పెద్దగా ఇబ్బంది లేకుండా ప్రజలు సహకరించారు. పోలీసు అధికారులు ముందస్తు చర్యలు తీసుకుని ప్రతి ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు చేశారు.

బీసీ సంఘ నాయకులు మాట్లాడుతూ బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు అందే వరకు పోరాటం కొనసాగుతుందని" తెలిపారు కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు వివిధ సంఘం నాయకులు కొమ్మ గోని వెంకటయ్య గౌడ్ లింగం ముదిరాజ్ మట్ట వెంకటయ్య గౌడ్ మోతిలాల్ నాయక్ పర్వత్ రెడ్డి జోగయ్య మొక్తాల శేఖర్ పురుషోత్తం చారి కురుమిద్ద యాదగిరి ఎర్ర శ్రీను జంగిల్ యాదగిరి భీమయ్య గౌడ్ కొయ్యల పుల్లయ్య దేవేందర్ జంగిలి ప్రసాద్ రఘు గౌడు బాలకృష్ణ శేఖర్ శ్రీను కొండల్ యాదవ్ గండికోట రాజు నరసింహ వెంకట్ రాములు భరత్ గౌడ్ పుట్ట శివ తదితరులు పాల్గొన్నారు



# మేమెంతో మాకంతా..
# కడ్తాలలో భారీ ర్యాలీ

**ఆమనగల్లు, అక్టోబర్ 18 (అక్షర గళం):**
తెలంగాణ బంద్ లో భాగంగా మేమెంతో మాకంతా అనే నినాదంతో బీసీ రిజర్వేషన్ల సాధనకై శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పల్ల వెంకటేష్ మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ ల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్,ర్యాలీ, రోడ్డుపై బైఠాయింపు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఉదయం నుంచే కడ్తాల్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో రోడ్లపై వచ్చి బీసీల హక్కుల సాధన కోసం నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేశారు. వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, హోటళ్లు, చికెన్ సెంటర్లు, వైన్స్ షాపులు స్వచ్ఛందంగా మూసివేయడం ద్వారా అన్ని వర్గాల వారు తమ మద్దతును తెలియజేశారు. ముందుగా కడ్తాల్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీసీ నాయకులు మరియు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అన్ని సబ్బండ వర్గాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. పట్టణ ప్రధాన రహదారులపై ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ వద్ద గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి జాతీయ రహదారిపై బైఠాయించి రస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమానికి మద్దతుగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు, బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారీ, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ బీసీలు రాష్ట్రంలో జనాభాలో అత్యధిక వర్గం అయినప్పటికీ రాజకీయ, ఆర్థిక, విద్యా రంగాల్లో ఇప్పటికీ వెనుకబడి ఉన్నారనీ, బీసీలకు 42% రిజర్వేషన్ ఇవ్వడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదనీ,సామాజిక న్యాయానికి ప్రతీక అని ప్రభుత్వం వెంటనే రిజర్వేషన్ల అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. బీసీల అభివృద్ధి లేకుండా తెలంగాణ అభివృద్ధి అసంపూర్ణమని పేర్కొన్నారు. రాష్ట్ర బంద్ బీసీ వర్గాల ఐక్యతకు చిహ్నంగా నిలిచిందనీ బీసీలు రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్నప్పటికీ రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో ఇంకా వెనుకబడిపోయారనీ,ఈ నేపథ్యంలో 42% రిజర్వేషన్ అమలు బీసీల ఆత్మగౌరవానికి, భవిష్యత్ తరాల అభివృద్ధికి మార్గం చూపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయపరమైన చర్యలు తీసుకుని రిజర్వేషన్లు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.

### 9వ షెడ్యూల్‌లో చేర్చి ఆమోదించాలి

బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ మరియు కడ్తాల్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్‌లు మరియు బీసీ నాయకులు మాట్లాడుతూ.. గవర్నర్ చేతిలో ఉన్న బీసీ బిల్లును వెంటనే ఆమోదించి పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధతతో కూడిన తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని బీజేపీ నాయకులను మరియు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. బీసీల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతామనీ, రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తూ బీసీల హక్కులు సాధించే వరకు మా పోరాటం ఆగదనీ హెచ్చరించారు. కార్యక్రమంలో కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చేగురి వెంకటేష్,మాజీ సర్పంచులు లక్ష్మీ నర్సింహారెడ్డి, లాల్కోట నర్సింహా గౌడ్, మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, శ్రీనివాస్ రెడ్డి, గురిగళ్ల లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచులు కడారి రామకృష్ణ, వినోద్, వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యా నాయక్, బీజేపీ మండలాధ్యక్షుడు దోనాదుల మహేష్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అబ్బు రమేష్, సీఐటీయూ కన్వీనర్ పెంటయ్య, బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మూడ రవి, వివేకానంద యూత్ అధ్యక్షుడు మాదవులు మరియు నాయకులు సత్యం యాదవ్, జహంగీర్ అలీ, మాలే మల్లేష్ గౌడ్, హెచ్ఆర్, మహేష్, సుధాకర్ గౌడ్, లాయక్ అలీ, వరికుప్పల రాజు,నాగరాజు,శ్రీశైలం గౌడ్, భూపాల్,గణేష్ గౌడ్, భిక్షపతి, మంగలపల్లి నర్సింహా, సిద్దిగారి దాసు, రాయికంటి సురేష్, శ్రీకాంత్, గూదె రాములు యాదవ్, భానుకిరణ్, మూడ అశోక్ మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బీసీ నాయకులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో
# కొంపల్లి బంద్

**సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపారులు మరియు ప్రజలు.**

**బీసీలను భ్రమలో లేరు రేవంత్ రెడ్డి, బిసి డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి.**

**- పెద్దబుద్దుల సతీష్ సాగర్**

**కొంపల్లి,అక్టోబర్-18(అక్షర గళం):**
మేమెంతో మాకంత అనే నినాదంతో బిసి రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలుచేసి, బీసీలను జనాభా ప్రతిపతికన రిజర్వేషన్లు కల్పించాలని కొంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో తెలంగాణ బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి ఆధ్వర్యంలో, కొంపల్లి బీజేపీ అద్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కొంపల్లి బంద్ కార్యక్రమానికి స్థానిక వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపి, స్వచ్ఛందంగా బిసి రిజర్వేషన్లకు సమ్మతం తెలైపారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ మాట్లాడుతూ, ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల రాజ్యాధికారాన్ని కనుమరుగు చేసే ప్రకృమియలో నిమగ్నం అయ్యింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీలపైన చిత్తశుద్ధి ఉంటే, వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ అమలుచేసి, క్యాబినెట్ కూర్పు చేసి సగానికిపైన మంత్రిత్వ శాఖలు బిసిలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పొమ్మనలేక పొగ బెడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అనుగుణంగా





అసెంబ్లీలో తీర్మానం చేసినట్టు చేసి, వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేయించి బీసీలను అన్యాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి సరిత రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, కొంపల్లి నాయకులు ప్రకాష్‌రావు, మురళీకృష్ణ, మహేందర్ సాగర్, మహిపాల్ రెడ్డి, ఆకుల శ్రీను, మహేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ నాయకులు నిరసన

**ఏ.ఎస్.రావు నగర్ డివిజన్, అక్టోబర్ 18, (అక్షర గళం):**
వెనుకబడిన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో కల్పించాలని కోరుతూ,బీసీ జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర బందు,బంద్ ఫర్ జస్టిస్ పిలుపుకు మద్దతు పలికిన బిజెపి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పెద్ద ఎత్తున ఉదయం నుంచి ఊరేగింపులు తీసి బందుకు మద్దతుగా ర్యాలీలు నిర్వహించారు.కాప్రా డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లో ఉన్న వాణిజ్య సంస్థలు,బ్యాంకులు, హోటల్స్,పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా బందును పాటించారు.

అనంతరం సైనిక్ పూరిలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూల మాల వేసి స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కె.రమేష్ యాదవ్,తెరాస శివకుమార్,కిషోర్ చారి,తెరాస కుమారస్వామి,ఆర్.విద్యాసాగర్,గణేష్ ముదిరాజ్, ఉప్పరి శ్రీకాంత్ ముదిరాజ్,తెరాస బేతాళ బాల్ రాజ్,టి.కృష్ణారెడ్డి,రొయ్యలు చిత్తారి ముదిరాజ్, మచ్చ లక్ష్మణ్ గౌడ్,సహదేవ్ గౌడ్.బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కల్వకుర్తిలో బీసీ జేఏసీ బంద్ సంపూర్ణం..

**స్తంభించిన జనజీవనం.. డిపోకే పరిమితమైన బస్సులు..**

**ఆర్టీసీ డిపో ముందు బీసీ బేటాయించిన బీసీ చేసిన నాయకులు..**

**నిర్మానుషంగా మారిన కల్వకుర్తి బస్టాండ్..**

**మూతపడ్డ దుకాణాలు.. కల్వకుర్తిలో బీసీ జేఏసీ నిరసనలు..**

**సంపూర్ణ మద్దతు పలికిన మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్..!**

**కల్వకుర్తి, అక్టోబర్ 18(అక్షరగళం):** బీసీ రిజర్వేషన్లలో భాగంగా బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపుమేరకు శనివారం కల్వకుర్తి పట్టణంలో బంద్ సంపూర్ణంగా సక్సెస్ అయ్యింది. రాష్ట్ర బందుకు అన్ని రాజకీయ పార్టీల మద్దతు తెలపడంతో కల్వకుర్తిలో జనజీవనం స్తంభించింది.





బందుతో కల్వకుర్తి పట్టణంలోని వాణిజ్య సంస్థలు దుకాణాలు బ్యాంకులు పెట్రోల్ బంకులు మద్యం షాపులు మూసి వేయబడ్డాయి. బందు సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు తెల్లవారుజామునే బస్ డిపో ముందు బేటాయించి డిపో నుండి బస్సులను కదలనివ్వకుండా డిపో ముందు టెంట్ లో కూర్చున్నారు. డిపో ముందు బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు కోసం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కల్వకుర్తి పట్టణంలో భారీ బైక్ ర్యాలీతో బిసి రిజర్వేషన్ అమలు చేయాలని ర్యాలీ నిర్వహించారు. బంద్‌తో కల్వకుర్తి బస్టాండ్ నిర్మానుషంగా మారింది. బీసీ జేఏసీ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు ఇచ్చిన పిలుపుకు కల్వకుర్తి డిపో ముందు చేపట్టిన కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు మైనారిటీ నాయకులు ఎస్సీ ఎస్టీ నాయకులు కుల సంఘాలు ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు.

# రాబోయే ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్‌లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలి

**ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**జూబ్లీహిల్స్, అక్టోబర్ 18, (అక్షర గళం):** రాబోయే ఎన్నికల్లో ఎర్రగడ్డ డివిజన్ లో మెజారిటీ ఓట్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇంచార్జీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం డివిజన్లోని ప్రతి బూతులో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు కడప గడపగడపకు చేరేలా వివరించాలని కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు చేసిన మోసాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే కాంగ్రెస్ నాయకులు బూతు లెవల్లో దొంగ ఓట్లు నమోదు చేసుకున్న వాటిని టిఆర్ఎస్ నేతలు పట్టుకొని ఎలక్షన్ కమిటీ కూడా ఫిర్యాదు




చేశారని కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో కృషి చేసి టిఆర్ఎస్ పార్టీ గెలిచే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా,కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, సంజీవ్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18, (అక్షరగళం):** అర్హులైన ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ అన్నారు. శనివారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్



డివిజన్ పద్మా నగర్ ఫేజ్ – 2 కి చెందిన బాలుడు బొమ్మగాని రేయన్ష్ తండ్రి బొమ్మగాని గౌతమ్ కుమార్ (8) అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు శ్రీనివాస్ ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి బొమ్మగాని రేయాన్ష్ కు రూ.1,10,000 లు విలువ గల ఎల్వోసీ చెక్కును మంజూరు చేయించగా శనివారం మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ చేతుల మీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు.

# సంపాదకీయం..

## అప్పుల నరకాసురుడిని వధించడమే కర్తవ్యం!

తెలుగు రాష్ట్రాలను అప్పుల నరకాసురుడు వేధిస్తున్నాడు. కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. మనమంతా కలసికట్టుగా ఈ అప్పుల నరకాసరుడిని అంతమొందించాలి. వీడిని మనకు తగించిన రాజకీయ పార్టీలకు తగు విధంగా బుద్ది చెప్పాలి. లేకుంటే మనమంతా కాళరాత్రిలో కాలం గడపాల్సి ఉంటుంది. ఉమ్మడిగా ఉన్న ఎపిలో లేనంత అవినీతి అక్రమాలు, విడిపోయాక విజృంభించాయి. ఏటా దీపావళి ఆనందాలు వెల్లివిరియాల్సిన చోట..అప్పుల అమావాస్య కమ్మకుంది. ప్రస్తుత, గత పాలకుల తీరు చూస్తే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుంచి బయటపడే మార్గం కనిపించడం లేదు. వరాల జల్లు కురిపించడం ద్వారా ప్రజలను నట్టేట ముంచుతున్నారు. అధికారంలోకి వచ్చాక చేతికి ఎముక లేదన్నట్లుగా ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు.




మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడులాంటి పెద్దమనిషి అడపదడపా హెచ్చిరిస్తున్నా పట్టించుకోవడం లేదు. అలాగని చేసిన అప్పులతో రాష్ట్రాలు బాగుపడ్డాయా అంటే అదీ లేదు. నెలనెలా జీతాలు ఇవ్వడం కూడా ఇప్పుడు ప్రభుత్వ ప్రతిభకు గీటురాయిగా మారింది. అప్పులు చేయడంలో వెనుకబడకూడదని పాలక పార్టీలూ భావిస్తున్నాయి. సంక్షేమ పథకాల పేరిట డబ్బు పంచి పెట్టినంత మాత్రాన ప్రజలు మళ్లీ మళ్లీ గెలిపిస్తున్నారా అంటే అదీ లేదు! ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలూ ప్రజలకు డబ్బు పంచుతున్నాయి. తాజాగా బీహార్ ఎన్నికలు కావచ్చు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కావచ్చు డబ్బు పందేరాలకు రెడీగా ఉన్నారు. ప్రజలుకూడా వచ్చిన కాడికి తీసుకోవాలన్న ధోరణిలో ఉన్నారు. అయితే డబ్బు తీసుకుంటున్న ప్రజలు మాత్రం తాము అనుకున్న వారికే ఓటు వేస్తున్నారు. ఈ డబ్బు పంపకం ఆగితే తప్ప మన ప్రజాసవామ్యం బాగుపడదు. అలాగే సంక్షేమ పథకాల పేరుతో చేస్తున్న డబ్బు పందేరాలకు కూడా ఎక్కడో ఒక చోట ఫుల్ స్టాప్ పడకపోతే తిప్పలు తప్పేలా లేవు. అలాగే పథకాలు పొందని ప్రజలు, పన్నులు చెల్లిస్తున్న వారు దీనిని నిలదీయక మానరు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో గత పన్నెండేళ్లుగా ఇదే సాగింది. భావి తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడం ఎలా అన్నది పక్కకు పోయింది. అపపులు చేసి పండగ చేస్తున్నారు. ప్రజలు కూడా అలవాటు పడ్డారు. ఓట్ల పండగ రావాలని కోరుకుంటున్నారు. ఈ పద్దతి మారకుంటే అభివృద్ది అన్నది పక్కకు పోయి పంచడమే పాలన అనే పద్దతి పాకిపోతుంది. అలా జరగకుండా రాజకీయ పార్టీలను కట్టడి చేయడానికి ప్రజలే పూనుకోవాలి. ప్రజలే చొరవ తీసుకొని హద్దులు మీరుతున్న సంక్షేమ పథకాల అమలుపై నిరసన గళం ఎత్తాలి. అప్పులతో ప్రజలకుపంచడంతో పాటు, పాలకులు కూడా సోకులు చేసుకుంటున్నారు. ఇలా ఎంతకాలం చేసిన ప్రజలకు అమావాస్య చీకట్లు తప్పవు. పాలకలుకు నిత్యదీపావళి కూడా తప్పదు. తాజా పరిస్థితులు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎంతకాలమీ అప్పుల జాతర అన్నది తెలియడం లేదు. లేని పక్షంలో రెండు తెలుగు రాష్ట్రాలు కోలుకోలేని విధంగా అప్పుల ఊబిలో కూరుకుపోతాయి!అప్పు చేయనిదే పూట గడవని పరిస్థితి ఉన్నప్పటికీ రెండు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ప్రభుత్వాల మాటలు మాత్రం కోటలు దాటు తున్నాయి. ఏదడిగినా లేదనకుండా హామీలు ఇచ్చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాలకేఈ దుస్థితి ఎందుకు వచ్చిందన్నది తెలుసుకోవాలి. ఎపి విభజన తరవాత కెసిఆర్, జగన్ చేసని నిర్వాకంతో ఇదంతా మొదలయ్యింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ ధనిక రాష్ట్రమని కెసిఆర్ ఊరూరా ఊదరగొట్టారు. రాష్ట్రం రెవెన్యూ మిగులులో ఉందని కేసీఆర్ ప్రకటించారు. అదే సమయంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రూ.20 వేల కోట్లకు పైగా రెవెన్యూ లోటుతో ఏర్పడింది. 11 ఏళ్లు గడిచేసరికి ధనిక రాష్ట్రమైన తెలంగాణ కూడా అప్పుల కుప్పగా మారింది. అప్పు కోసం వెళితే దొంగను చూసినట్టు చూస్తున్నారని

ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాస్తవాన్ని బయటపెట్టారు. తెలంగాణ పరువు తీస్తావా అని బిఆర్ఎస్ నేతలు రేవంత్‌పై కత్తులు దూస్తున్నారు. ఆంధ్రలో కూడా ఇదే దుస్థితి ఉంది. జగన్ తనను తాను ఓ యువరాజుగా భావించి భీమిలి బీచ్ వద్ద ప్యాలెస్‌లు కట్టుకున్నారు. రాష్ట్రం అప్పులు పది లక్షల కోట్లు దాటాయి. అటు ధనిక రాష్ట్రం, ఇటు రెవెన్యూ లోటుతో ఏర్పడిన రాష్ట్రం కూడా కుదేలవడానికి కారణం ఇద్దరు నేతలే అని వేరుగా చెప్పనక్కర్లేదు. పలు పతకాల పేరుతో రాష్ట్రాలను లూటీ చేయించారు.

ప్రజాధనాన్ని పప్పు బెల్లాల్లా పంచిపెట్టడంతో ఇప్పుడు దివాళకు చేరుకున్నాయి. దారుణం ఏమంటే సంక్షేమ పథకాలకు కూడా అప్పులు చేయవలసి వస్తోంది. వేలకోట్లు వడ్డీలుగా చెల్లించాల్సి వస్తోంది.

ప్రభుత్వ ఆస్తులను కుదువ పెట్టడమే కాకుండా, భవిష్యత్ ఆదాయాలను కూడా తాకట్టు పెట్టి అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయడం వల్లనే తెలుగునాట దుర్భర పరిస్థితి దాపురించింది. అధికారం కోసం రాజకీయ పార్టీలు అడ్డమైన గడ్డి తింటాయనడానికి ఈ రెండు రాష్ట్రాల ఆర్థిక దుస్తితి కారణంగా చెప్పు కోవాలి. ఇప్పుడు పాలకులు దీని నుంచి బయటపడకుండా మరీ అప్పులు చేసేస్తున్నారు. సంక్షేమం పేరిట అలవికాని పథకాలను ప్రకటిస్తూ తెలుగు రాష్ట్రాలను దివాలా తీయిస్తున్నారు. దీంతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువై అల్లాడుతున్నారు. ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని తెలిసి కూడా కొత్త పథకాల ప్రకటనలో పాలకపార్టీలు తగ్గేదేలే అన్నట్టుగా పోటీ పడుతున్నాయి. ఉచితబస్సు, ఉచిత బియ్యం, ఉచితంగా వేల రూపాయల బదిలీలు ..వంటివన్నీచేస్తున్నారు. కానీ ఒక్క రోడ్డు గుంత పూడ్చడానికి మత్రం డబ్బులు ఉండడం లేదు. ఎన్నికల్లో ప్రయోజనం పొందడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలను రేసు గుర్రాల్లా వదిలారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కోసం ప్రస్తుత రేవంత్ హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూములను కూడా ఎడా పెడా అమ్మేస్తున్నారు. అయినా రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతూనే ఉంది. రైతు రుణ మాఫీ కోసం దాదాపు పాతిక వేల కోట్ల రూపాయలు పంచిపెట్టిన తీరువవల్ల కలిగిన ప్రయోజనం కూడా అంతంత మాత్రమే. జగన్ బాధపోయినా ఆంధ్రప్రదేశ్‌లో కూడా సంక్షేమ పథకాల జాతర ఆగడం లేదు. తెలంగాణలో ప్రారంభమైన అనేక పథకాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆపసోపాలు పడుతున్నరు. 2 1ప్పుల నరకాసురుడిని మనమే కాల్చాలి. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. పథకాల పేరుతో చేస్తున్న అప్పులపై ప్రశ్నించాలి. అప్పుడే మనకు నిజమైన దీపావళి అని గుర్తించాలి.

## దీపావళి అంటేనే దీపాలు వెలగించడం

### లక్ష్మీపూజలతో పాటు..ఇంట్లో దీపాల వెలుగు

దీపావళికి ఇంట్లో దీపాలు వెలిగించడం, లక్ష్మీదేవికి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఊరంతా దీపాలు వెలగించే సమయమిది. ఇళ్లల్లో అయితే ఇక చెప్పనక్కరలేదు. అయితే దీపాలు ఎక్కడెక్కడ వెలగిస్తే మంచిదో కూడా తెలుసుకోవాలి. దీపావళి అక్టోబర్ 20న సోమవారం జరుపుకుంటున్నారు. దీపావళి రోజున లక్ష్మి దేవిని పూజించడంతో పాటు, లక్ష్మి పూజలు చేయించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఇంట్లో దీపాలు వెలిగించడం కూడా చాలా పవిత్రమైనదిగా పరిగణిస్తారు. ఈ రోజున దీపాలు వెలిగించడం వల్ల ఇంటి నుండి ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి వస్తుందని నమ్ముతారు. కాబట్టి, దీపావళి రోజున ఇంట్లో ఆయా ప్రదేశాలలో దీపాలు వెలిగించడం శుభప్రదం. దీపావళి నాడు ఇంటి ప్రాంగణంలో దీపం వెలిగించాలి. ఇది ఇంటి నుండి ప్రతికూల శక్తిని దూరంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుందని, జీవితంలో ఆనందాన్ని తెస్తుందని నమ్ముతారు. దీపావళి నాడు ఇంటి ప్రధాన ద్వారం వద్ద దీపం వెలిగించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. మత విశ్వాసాల ప్రకారం, అలా చేయడం వల్ల ఇంట్లో సంపద, శ్రేయస్సు పెరుగుతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది. దీపావళి రోజున వంటగదిలో దీపం వెలిగించడం చాలా శుభప్రదంగా భావిస్తారు. వంటగదిలో దీపం వెలిగించడం ద్వారా, మీరు అన్నపూర్ణేశ్వరి ఆశీస్సులను పొందవచ్చు. దీపావళి నాడు, తులసి మొక్క దగ్గర దీపం వెలిగించాలి. తులసి మొక్క దగ్గర దీపం వెలిగించడం ద్వారా లక్ష్మీదేవి ఆశీస్సులను పొందవచ్చు. ఇది జీవితంలో ఆనందం, శాంతిని ఇస్తుందని నమ్ముతారు. తులసికోట వద్ద కార్తీక మాసంలో కూడా దీపాలు వెలిగిస్తారు. కొందరు దీపావళి నుంచి కార్తీకమాసం వరకు వెలిగిస్తూనే ఉంటారు.

# సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి

### దీపావళి రోజు లక్ష్మీపూజలు ప్రత్యేకం

### ప్రమిదలలో నూనెతో దీపాలు వెలగించడం శుభకరం

భారతీయ సాంస్కృతిక వారసత్వ చిహ్నం మన దీపావళి. దీనికి అనేక కథనాలు మనకు కనిపిస్తాయి. ప్రధానంగా నరకాసురుడిని వధించన రోజుగా... దీపావళిని యుగయుగాలుగా జరుపుకొంటున్న పండుగ దీపావళి. భారతీయ సనాతన ధర్మం దీపారాధనకు విశిష్ట స్థానం ఇచ్చింది.

దీపావళి నాడు లక్ష్మి పూజ నిర్వహించాలని విష్ణు, మార్కండేయ పురాణాలు ప్రత్యేకంగా చెప్పాయి. క్షీరసాగర మథనంలో లక్ష్మీదేవి ఆవిర్భవించిన రోజును దీపావళిగా కూడా పేర్కొంటారు. దీపావళి నాటి సాయంత్రం ఇంటి ముంగిట కల్లాపు చల్లి ముగ్గులు పెట్టాలి. తులసికోట దగ్గర అలంకారాలు చేయాలి. అష్టయిశ్వైర్యాలు అనుగ్రహించే లక్ష్మీదేవితోపాటు గణపతిని కూడా అర్చించాలి. ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. షడ్రుచులతో కూడిన వంటకాలను నివేదించాలి. ధూప, దీప నివేదనలు పూర్తయిన తరువాత...

ప్రమిదలను ఇంటి ముంగిట అలంకరించాలి. తులసికోట దగ్గర, ప్రతి గుమ్మానికి ఇరువైపులా దీపాలు పెట్టాలి. అలా దీపజ్యోతులతో ప్రకాశవంతమైన ఇంటికి మహాలక్ష్మి వచ్చి కొలువై ఉంటుందంటారు.

దీపదర్శనం సకల పాపాలను పోగొడుతుంది. హృదయం అనే ప్రమిదలో భక్తి అనే తైలాన్ని నింపి, విశ్వాసం అనే వత్తిని ప్రేమ అనే అగ్నితో జ్వలింపజేసేదే దీపం. కళ్ళలో కనిపించే వెలుగు దాని కాంతి, జ్ఞానం అనే జ్యోతి. దీపకాంతులు విరజిమ్మే ఇంట్లో లక్ష్మీదేవి నివసిస్తుందనీ, నిత్యం ఉభయ సంధ్యల్లో దీపాలు వెలిగే ఇంట సిరిసంపదలు, సౌభాగ్యాలు వెల్లివిరుస్తాయని శాస్త్రవచనం. దీపావళి వేడుకలు ప్రాచీన కాలం నుంచి జరుగుతున్నాయి. పురాణాల్లో, ఇతిహాసాల్లో దీని ప్రస్తావన ఉంది. శ్రీఆదిశంకరాచార్యులు షణ్మత స్థాపన చేసినప్పుడు... పంచాయతన పూజా విధానంలో స్కంధునికి ప్రతీకగా... దీపారాధన ఏర్పాటు చేశారు. ఏ శుభ కార్యాన్ని ప్రారంభించినా ముందుగా దీపారాధన చేయడం ఆచారం. దీపం అగ్నికి సంకేతం. సత్కార్యాన్ని అడ్డుకోవడానికి వచ్చిన దుష్టశక్తులను దహించేయాలన్నది దానిలోని అంతరార్థం. సృష్టి, స్థితి, లయలకు దీపంతో సంబంధం ఉంది. దీపంలో కనిపించే నీలం, తెలుపు, ఎరుపు రంగులు త్రిమూర్తులకు ప్రతీకలంటారు. అదే విధంగా, విద్య, శక్తి, ఐశ్వర్యాలను ప్రసాదించే సరస్వతి, దుర్గ, మహాలక్ష్మి ఆ దీపకాంతిలో కొలువై ఉంటారని పూర్వులు చెప్పారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల వారు తమతమ ఆనవాయితీల ప్రకారం ఈ పండుగను నిర్వహించుకుంటున్నారు. ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లో అయిదు రోజుల పాటు... ధనత్రయోదశి (లక్ష్మి పూజ), నరకచతుర్దశి (నరక సంహారం), దీపావళి (నరకాసుర సంహారానికి ఆనందం ప్రకటించడం, పితృదేవతలను స్మరిస్తూ, భూలోకానికి వచ్చిన వారు తిరిగి ఊర్ధ్వలోకాలకు వెళ్ళే మార్గం సూచిస్తున్నట్టు దివిటీలు చూపించడం) ఆశ్వయుజ మాసం చివరిలో వస్తాయి. కార్తిక మాసం ప్రారంభం రోజును... అంటే 'బలి పాడ్యమి'గా పరిగణిస్తారు.

ఆ రోజున గోవర్ధన పూజలు జరుగుతాయి. విదియనాడు సోదరి ఇంట సోదరుడు విందు (భగినీ హస్తభోజనం) ఆరగించి, దీవెనలు, కానుకలు ఇస్తాడు. ఇది రక్షాబంధన్‌ను పోలి ఉంటుంది.



దక్షిణ భారతదేశంలో... నరక చతుర్దశి, దీపావళిగా... రెండు రోజుల పండుగగా దీన్ని నిర్వహిస్తారు. బెంగాల్ ప్రాంతంలో కాళీ పూజలు, తమిళనాడులో ప్రత్యేకంగా పితృ పూజలు చేస్తారు. దీపావళి ముందురోజే ఇంట్లో అందరూ తైలంతో అభ్యంగన స్నానం చెయ్యాలి. తైలంలో లక్ష్మి, జలంలో గంగ సూక్ష్మరూపంలో ఉంటారని శాస్త్రాలు చెప్పాయి. అలాగే దీపావళి రోజున కూడా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయాలి. ఆ రెండు రోజులూ ఉదయాన్నే ఇష్ట దైవాలను పూజించాలి. దీపాలను వెలిగించి, పూజామందిరం దగ్గర, ఇంటి ముందు, తులసికోట దగ్గర ఉంచాలి.

ఇకపోతే దీపావళికి కొత్తగా వ్యాపారాల లెక్కలను ప్రారంభించడం కూడా ఆనవాయితీ. అందుకే పూజలు చేసిన మరుసటి రోజు వ్యాపారులు తమ వ్యాపారలకు సెలవు ఇస్తారు.

# దీపావళి ముందురోజు ధనత్రయోదశి

ధంతేరస్... దీపావళి పండుగకు ముందు త్రయోదశి నాడు వస్తుంది. ఆశ్వయుజ బహుళ త్రయోదశి నాడు ధంతేరస్ పర్వదినం జరుపుకుంటారు. అందుకే ధంతేరస్‌ను ధనత్రయోదశి అని కూడా పిలుస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 18న శనివారం ధంతేరస్ వచ్చింది. ధంతేరస్‌తోనే దీపావళి పండుగ వేడుకలు మొదలవుతాయి. ఐదు రోజుల పాటు సాగుతాయి. అంతేకాదు.. దీపావళికి ముందు వచ్చే ఈ త్రయోదశిని ధంతేరస్.. ధన త్రయోదశి.. చోటీ దీపావళి అంటారు. ఇక ధంతేరస్‌ను ధనలక్ష్మిని ఆరాధించే పవిత్రమైన రోజుగా అభివర్ణిస్తారు. భక్తుల కోరికలను తీర్చడానికి 'అదృష్ట లక్ష్మి' తనను పూజించే ప్రతి ఇంటికీ ఈ రోజు అతిథిగా విచ్చేస్తుందన్నది ఒక నమ్మకం. అందుకే ఈ పండుగ రోజు బంగారం, వెండి వంటి వస్తువులు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల విశ్వాసం. ధనత్రయోది రోజున కొంచెంకానీ బంగారం, వెండి కొనుగోలు చేస్తుంటారు ప్రజలు. ఇక వ్యాపారులు కొత్త ఒప్పందాలు చేసుకోవాలన్నా, నూతన వ్యాపార లావాదేవీలకు శ్రీకారం చుట్టాలన్నా, పెట్టుబడులు పెట్టాలన్నా 'ధన్‌తేరస్' అనువైన రోజగా భావిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే ధంతేరస్‌ను 'అదృష్ట లక్ష్మి' అతిథిగా వచ్చే రోజుగా భావిస్తారు. ధన త్రయోదశి అంటే సంపద, శ్రేయస్సు పెంచే త్రయోదశి అని అర్థం. ధంతేరస్ నాడు ధన్వంతరికి, కుబేరుడితోపాటు లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. దేవదానవులు సముద్ర మథనం చేస్తున్న వేళ.. ధన్వంతరి భగవానుడి చేతిలో కలశంతో దర్శనం ఆచ్చారని అంతా నమ్ముతారు. మరి కొన్ని చోట్ల అపమృత్యు నివారణ కోసం దీపాలను వెలిగించడం సంప్రదాయం. ధనత్రయోదశినే కొన్ని ప్రాంతాల్లో 'యమ త్రయోదశి' అని కూడా పిలుస్తారు. ఈ రోజున సాయంత్రం భక్తులందరూ లక్ష్మీదేవిని పూజిస్తారు. ఇంటి చుట్టూ దీపాలు వెలిగించి లక్ష్మీదేవిని ఆరాధిస్తారు. ఈ పూజలో భాగంగా




గోధుమ, పెసలు, మినుములు, కందులు, బార్లీ .. మొదలైన వాటిని అమ్మవారికి సమర్పిస్తారు. అలాగే అపమృత్యు నివారణ కోసం నూనెతో దీపం వెలిగిస్తారు. దీనినే 'యమదీపం' అని కూడా అంటారు. దంతేరస్ నాడు బంగారం, వెండి.. విలువైన ఆభరణాలను కొనుగోలు చేస్తే కలిసిరావడంతోపాటు శుభప్రదం అని చెబుతారు. ఇది సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఈ రోజు ఏం కొనుగోలు చేసినా రెట్టింపవుతుందని విశ్వాసం. అందుకే ఈ పర్వదినం నాడు బంగారం, వెండితోపాటుగా ఇంట్లోకి అవసరమైన ఇతర వస్తువులను కూడా కొనుగోలు చేస్తారు. బంగారం, వెండి వస్తువులతోపాటు వెండి లక్ష్మి, గణెళిశు డి విగ్రహాలను కొనుగోలు చేయవచ్చు. చీపురును లక్ష్మీదేవి రూపంగా పరిగణిస్తారు. ఈ రోజు చీపురు కొనడంతో పేదరికం, కష్టాలు, అనారోగ్య సమస్యలతోపాటు ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ప్రతీతి. వాహనం కొనడం కూడా శ్రేయస్కరమే. అయితే పెరుగుతున్న బంగారం, వెండిలతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.

# ఆదినా మసీదుపై మరోమారు వివాదం

### యూసుఫ్ పఠాన్ పోస్ట్‌తో తిరిగి గందరగోళం

భారత మాజీ క్రికెటర్, తృణమూల్ కాంగ్రెస్ టీఎంసీ ఎంపీ యూసుఫ్ పఠాన్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ పశ్చిమ బెంగాల్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. మాల్దా జిల్లాలోని చారిత్రక అదినా మసీదుపై ఆయన చేసిన పోస్ట్‌తో పాత వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ కట్టడం మసీదు కాదని, అది ఆదినాథ్ ఆలయం అని బిజెపి వాదిస్తోంది. గురువారం యూసుఫ్ పఠాన్, మాల్దాలోని అదినా మసీదును సందర్శించిన ఫొటోలను 'ఎక్స్' లో పంచుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో ఉన్న అదినా మసీదు ఒక చారిత్రక





కట్టడం. దీనిని 14వ శతాబ్దంలో ఇలియాస్ షాహీ వంశానికి చెందిన రెండో పాలకుడు సుల్తాన్ సికందర్ షా నిర్మించారని అంటారు. 1373-1375 మధ్య కాలంలో నిర్మించిన ఈ మసీదు, అప్పట్లో భారత ఉపఖండంలోనే అతిపెద్దదిగా ఉండేది' అని పఠాన్ తన పోస్టులో పేర్కొన్నారు. పఠాన్ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే బిజెపి బెంగాల్ శాఖ దీనిపై తీవ్రంగా స్పందించింది. అది అదినా మసీదు కాదని, ఆదినాథ్ ఆలయమని కౌంటర్ ఇచ్చింది. ఇదే సమయంలో పలువురు సోషల్ మీడియా యూజర్లు కూడా ఈ చర్చలో పాల్గొన్నారు. అనేక చారిత్రక ఆధారాలను ఉటంకిస్తూ, ఒక హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసి దానిపై ఈ కట్టడాన్ని నిర్మించారని యూసుఫ్ పఠాన్‌కు సూచించారు. ఆదినా మసీదు వివాదాలకు కేంద్రంగా నిలవడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది, వృందావన్‌కు చెందిన విశ్వవిద్యా ట్రస్ట్ అధ్యక్షుడు హిరణ్మోరు గోస్వామి నేతృత్వంలోని పూజారుల బృందం ఈ కట్టడంలోకి ప్రవేశించి హిందూ సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించింది. కట్టడం లోపల హిందూ దేవతల విగ్రహాలు ఉన్నాయని, ఇది ఒకప్పుడు ఆలయమేనని వారు వాదించారు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వారిని అడ్డుకున్నారు. ఈ ఘటన తర్వాత, భారత పురావస్తు శాఖ గోస్వామిపై కేసు నమోదు చేసింది. వివాదం నేపథ్యంలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఈ కట్టడాన్ని అధికారులు మూసివేశారు. భద్రతను కట్టుదిట్టం చేసి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, ఒక పోలీస్ చెక్‌పోస్ట్‌ను కూడా నెలకొల్పారు. అదినా మసీదును 1369లో బెంగాల్ సుల్తానేట్‌కు చెందిన సికందర్ షా నిర్మించారు. ఇది ఆ కాలపు ముస్లిం వాస్తుశిల్పానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని ఏఎస్ఐ పేర్కొంది. సికందర్ షా సమాధి కూడా ఇందులోనే ఉంది. తాజా పరిణామాలతో ఈ చారిత్రక కట్టడం మరోసారి వార్తల్లోకెక్కింది.

# శ్రీవారి దర్శనం పేరుతో భక్తులకు టోకరా

### 4లక్షలు వసూలు చేసి దుండగుడి పరార్

### మోసగాడి కోసం పోలీసుల ఆరా

తిరుమల శ్రీవారి దర్శనం పేరుతో ఓ దళారీ భక్తులను మోసగించి పరారయ్యాడు. శ్రీవారి సేవా టికెట్లు ఇప్పిస్తానని తెలంగాణ భక్తుల నుంచి రూ.4 లక్షలు వసూలు చేశాడు. డబ్బులు ఆన్‌లైన్ ద్వారా వేసుకున్న అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్ చేశాడు. దీంతో ఓ భక్తుడు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు తిరుమల పోలీసులు కేసు నమోదు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి దర్శనం కోసం పెద్దసంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు.ఆ శ్రీనివాసుడిని కనులారా వీక్షించి పునీతులవు తుంటారు భక్తులు. ఏడాదిలో ఒక్కసారన్నా తిరుమలకు రావాలని తపించిపోతుంటారు. అయితే తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల పట్ల కొందరు మోసపూరితంగా వ్యవహరిస్తుంటారు. శ్రీవారి దర్శనం టికెట్లు ఇస్తామని.. దగ్గరుండి శ్రీవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తామంటూ భక్తులను నమ్మబలుకు తారు. వీరి మాయమాటలు నమ్మిన కొందరు భక్తులు త్వరగా శ్రీవారి దర్శనం అవుతుందని భావించి వారికి డబ్బులు ఇస్తుంటారు. తీరా తిరుమలకు వెళ్లాక సదరు వ్యక్తి మోహం చాటేయడంతో తాము మోసపోయి నట్లు గుర్తించి లబోదిబోమంటుంటారు. ఇప్పుడు తాజాగా ఇలాంటి ఘటనే తిరుమలలో చోటు చేసుకుంది. శ్రీవారి సేవా టికెట్ల పేరుతో మోసానికి పాల్పడ్డాడు దళారి. శ్రీవారి సేవా టిక్కెట్లు ఏర్పాటు చేస్తామని ఓ దళారీ భక్తులను మోసం చేశాడు. ఏకంగా హోంమంత్రి, టీటీడీ ఉద్యోగుల పేరు చెప్పి భక్తులను బురిడీ కొట్టించాడు దళారి అశోక్. ఇతడి మాటలు నమ్మిన భక్తులు బాగానే సమర్పించారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా భక్తుల నుంచి దాదాపు 4 లక్షల 10వేల రూపాయలు వరకు వసూలు చేశాడు దళారీ. అయితే డబ్బులు తీసుకున్న వెంటనే ఫోన్ ఆఫ్ చేసి దళారీ పరారయ్యాడు. అయితే దళారీ చేతిలో మోసపోయమని గ్రహించిన తెలంగాణకు చెందిన బజ్రంగ్ అమన్ గోయల్.. విజిలెన్స్ వింగ్‌ను ఆశ్రయించాడు. దళారీ మోసం గురించి ఈ మెయిల్ ద్వారా టీటీడీ విజిలెన్స్ వింగ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు భక్తుడు. విజిలెన్స్ వింగ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి దళారీల పట్ల శ్రీవారి భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

తెలుగు దినపత్రిక https://aksharagalam.com
అక్షరగళం
ప్రతి అక్షరం ప్రజల కోసం

విష్ణువు శక్తికి, మాయకు కారణం లక్ష్మీ పక్కనుండటమే అంటారు. భూదేవి కూడా ఆమె మరో అంశమని చెబుతారు. దేవీ మహాత్మ్యంలో మహాశక్తియే మహాలక్ష్మీగా చెప్పబడింది.

పురాణాలు, ఇతిహాసాలలో లక్ష్మీ దేవి గురించి వివిధ రకాలుగా పేర్కొన్నారు. సృష్టి ఆరంభం నుంచే శ్రీమహావిష్ణువునకు లక్ష్మీదేవి తోడుగానే ఉందని, 'నిత్యానపాయిని' లక్ష్మీనారాయణులు వేరు వేరు కాదని కొందరు అంటారు. సృష్టిని పాలించడానికి విష్ణువుకు తోడుగా ఉండమని లక్ష్మీదేవిని జగన్మాత ప్రసాదించిందని దేవీ భాగవతంలో పేర్కొన్నారు. లక్ష్మీదేవి ఓసారి విష్ణువు నుంచి వేరు కావడంతో ఆయన శక్తి హీనుడయ్యాడు. అప్పుడు బ్రహ్మ ఆదేశాలతో భృగు మహర్షి తపస్సు చేయగా లక్ష్మీదేవి ఆయనకు కుమార్తెగా జన్మించింది. అనంతరం విష్ణువుతో వివాహం చేశాడు. కాబట్టి లక్ష్మీదేవిని 'భార్గవి' అని కూడా అంటారు.

**ఆకాశంలోని ఇంద్రధనస్సులో ఏడు రంగులు..**
**నిత్యం కనిపించాలి అందరి ముఖాల్లో నవ్వుల కాంతులు.. నవ్వుతూ ఎదుర్కోవాలి కష్టాలు..**
**ఏడ్చే వారికి తరిగిపోవు ఇబ్బందులు.. ఈ రోజైనా తినండి తియ్యని మిఠాయిలు..**
**ఇంటి నిండా వెలిగించండి వెలుగుల జ్యోతులు.. చీకటికి చెప్పండి తాత్కాలిక వీడ్కోలు..**
**టపాసులతో ఠారెత్తాలి వేడుకలు.. బాణసంచా కాల్చేటపుడు భద్రం పిల్లలు.. వారికి ఎల్లప్పుడూ**
**సూచనలివ్వాలి పెద్దలు..ముందుగా అందరికీ దీపావళి శుభాకాంక్షలు..**

# దీపావళి

## లక్ష్మీ పూజా విధానం వ్రత నియమాలు



దీపం జ్యోతి పరబ్రహ్మమ్, దీపం సర్వత మోహరమ్, దీపేన సాధ్యతే సర్వమ్, సంధ్యా దీపం నమామ్యహమ్.. ఆశ్వయుజ బహుళ చతుర్దశినే నరక చతుర్దశి అంటాం. నరక చతుర్దశి తర్వాతి రోజే దీపావళి. వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. లోకకంటకుడైన నరకుడు విష్ణువు చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా భూదేవి వరం పొందుతుంది. దీపావళి రోజు లక్ష్మీదేవిని విధిగా పూజించాలి. సంపద, శ్రేయస్సుకు దేవతగా చెప్పుకునే లక్ష్మీని పూజించేటప్పుడు కొన్ని నియమాలు ఉన్నాయి. సాయంత్రం వేళలో పూజ ప్రారంభించాలి. దీపావళి ప్రతి పూజలోనూ వినాయకుడిని ఆరాధించడం సంప్రదాయం. లక్ష్మీదేవిని వినాయకుడిని కలిపి పూజిస్తారు. లక్ష్మీదేవి పూజలో భాగంగా ముందుగా పసుపుతో వినాయకుడిని పూజిస్తారు. దీపం వెలిగించి ఈ కింది మంత్రంతో పూజ ప్రారంభించాలి.

### ప్రాణ ప్రతిష్ఠ

'శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే
దీపత్వం బ్రహ్మరూపో సి జ్యోతిషాం ప్రభురవ్యయః
సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చ దేహిమే

బెల్లం ముక్కను నివేదన చేస్తూ ఓం ప్రాణాయస్వాహా, ఓం అపానాయస్వాహా, ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా ,మధ్యే మధ్యే పానీయం సమర్పయామి.

అసునీతే పునరస్మా సుచక్షుః పునః ప్రాణ మిహనోధేహి భోగం
జ్యోక్పశ్యేమ సూర్య ముచ్చరంత మనమతే మృడయానస్వస్తి
అమృతమాపః ప్రాణానేన యధాస్థాన ముపహ్యయతే
రక్తాం భోధిస్థపోతోల్లసదరుణ సరోజాధిరూఢాకరాబ్జైః
పాశంకోదండ మిక్షూద్భవ మళిగుణమప్యం కుశం పంచబాణాన్
బిభ్రాణా సృక్కపాలం త్రిణయనవిలసత్ పీన వక్షోరుహాఢ్యా
దేవీబాలార్కవర్ణాభవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః
పై మంత్రాన్ని చదువుతూ ప్రాణప్రతిష్ఠ చేసుకోవాలి.

### కలశ స్థాపన

వేదిక మధ్యలో ఎర్రటి వస్త్రాన్ని వేసి దాని మీద ధాన్యాన్ని పోసి కలశాన్ని ఉంచాలి. బంగారం, వెండి, రాగి పాత్రను కలశంగా పెట్టి అందులో మూడు భాగాలు నీటిని పోయాలి. కలశంలో మామిడి ఆకులను వేయాలి. వేదిక మీద పోసిన ధాన్యంలో తామర పువ్వును గీసి లక్ష్మీ విగ్రహాన్ని ఉంచాలి. అలాగే ఒక పళ్లెంలో కొన్ని నాణేలను ఉంచాలి. తరువాత కలశాన్ని కుంకుమతో అలకరించి ఈ కింది మంత్రాన్ని చదువుకోవాలి.

'గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి
నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు
ఆయాంతు దేవపూజార్థం – మమ దురితక్షయకారకాః
కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానంచ సంప్రోక్ష్య'

### లక్ష్మీదేవి అథాంగ పూజ.

చంచలాయై నమః పాదౌ పూజయామి
చపలాయై నమః జానునీ పూజయామి
పీతాంబర ధరాయై నమః ఊరూ పూజయామి
కమలవాసిన్యై నమః కటిం పూజయామి
పద్మాలయాయై నమః నాభిం పూజయామి
మదనమాత్రే నమః స్తనౌ పుజయామి
లలితాయై నమః భుజద్వయం పూజయామి
కంబ్కుంఠ్యై నమః కంఠం పూజయామి
సుముఖాయై నమః ముఖం పూజయామి
శ్రియై నమః ఓష్ఠౌ పుఅజయామి
సునాసికాయై నమః నాసికం పూజయామి
సునేత్రాయై నమః ణేత్రే పూజయామి
రమాయై నమః కర్ణౌ పూజయామి
కమలాలయాయై నమః శిరః పూజయామి
ఓం శ్రీలక్ష్మీదేవ్యై నమః సర్వాణ్యంగాని పూజయామి

### ఈ కింది మంత్రాన్ని పఠిస్తూ దీపం వెలిగించాలి

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీం
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ
ఘృతాక్తవర్తి సంయుక్తం అంధరాశి వినాశకం
దీపం దాస్యామి తే దేవి గృహాణ ముదితాభవ
శ్రీలక్ష్మీదేవ్యై నమః దీపం దర్శయామి.

లక్ష్మీ దేవికి తిలకాధారణ చేసి, విగ్రహం ముందు పూలు, కుంకుమ, పసుపు, గంధం, నైవేద్యం, పండ్లు, కొబ్బరి, మొదలైనవి సమర్పణలు ఉంచాలి. అలాగే బంగారు, వెండి ఆభరణాలు, ముత్యాలు, నాణేలను కూడా సమర్పించవచ్చు. లక్ష్మీదేవికి పంచామృతాలతో అభిషేకం చేయాలి. ఆ తర్వాత శుద్ధోదక స్నానం చేయాలి. ఆభరణం, ముత్యాన్ని నీటిలో వేసి ఆ నీటితో అభిషేకం చేయాలి. విగ్రహాన్ని వస్త్రంతో తుడిచి కలశంలో పెట్టాలి.

### దీపావళి పండుగను జరుపుకోవడానికిగల ముఖ్య కారణాలు

మనం దీపావళిని ఎందుకు జరుపుకుంటాం? ఈ పండుగ మిమ్మల్ని సంతోషంగా ఉండేలా చేస్తుంది. అంతేకాక ఒక మంచి సమయం అయిన శీతాకాలంలో రావడం వలన ఎక్కువగా అస్వాదిస్తాం. ఈ సమయంలో దీపావళి జరుపుకోవటానికి 8 పౌరాణిక మరియు చారిత్రక కారణాలు ఉన్నాయి. హిందువులకు మంచి కారణాలు ఉన్నాయి. కానీ ఇతరులు కూడా దీపాలతో గొప్ప ఉత్సవంగా జరుపుకుంటారు.

1. లక్ష్మి దేవి పుట్టినరోజు సంపద యొక్క దేవత లక్ష్మి దేవి,సముద్ర మథనం సమయంలో కార్తీక మాసంలో అమావాస్య రోజున అవతరించారు. అందుకే లక్ష్మిదేవికి దీపావళికి సంబంధం ఉంది.
2. విష్ణువు లక్ష్మీదేవిని కాపాడిన రోజు దీపావళి రోజున విష్ణువు తన ఐదవ అవతారం అయిన వామన అవతారంలో బలి చక్రవర్తి చేర నుండి లక్ష్మి దేవిని కాపాడెను. ఇది దీపావళి రోజున లక్ష్మి పూజలు చేయటానికి మరో కారణం.
3. కృష్ణుడు నరకాసురుడుని చంపిన రోజు దీపావళి ముందు రోజు,కృష్ణుడు రాక్షసు రాజు నరకాసురుడుని చంపి మరియు తన నిర్బంధంలో ఉన్న 16,000 మంది మహిళలను రక్షించేను. ఈ స్వేచ్ఛ యొక్క వేడుకను దీపావళి రోజుతో సహా రెండు రోజుల పాటు జరుపుకుంటారు.
4. పాండవులు తిరిగి వచ్చిన సమయం గొప్ప పురాణం మహాభారతం ప్రకారం,పాండవులు పాచికలు ఆట (జూదం)లో కౌరవుల చేతిలో పరాజయం పొందిన ఫలితంగా 12 సంవత్సరాల బహిష్కరణకు గురి అయ్యారు. పాండవులు 12 సంవత్సరాల తర్వాత కార్తిక అమావాస్య నాడు కనిపించారు.
5. రాముని యొక్క విజయం గొప్ప ఇతిహాసమైన రామాయణంలో, శ్రీరాముడు, సీతా మరియు లక్ష్మణుడు రావణ సంహారం తర్వాత లంక నుండి అయోధ్యకు కార్తిక అమావాస్య రోజున తిరిగి వచ్చారు. అయోధ్య పౌరులు ఆ రోజున మట్టి దీపాలతో మొత్తం నగరంను ఎప్పుడు ప్రకాశవంతముగా ఉండేలా అలంకరించారు.
6. విక్రమాదిత్యుడు పట్టాభిషేకం గొప్ప హిందూ మత రాజైన విక్రమాదిత్యుడికి దీపావళి రోజున పట్టాభిషేకం జరిగినది. అందుకే దీపావళి ఒక చారిత్రాత్మక సంఘటన అయింది.
7. ఆర్య సమాజం ప్రత్యేకమైన రోజు హిందూ మతం యొక్క గొప్ప సంస్కర్త మరియు ఆర్యసమాజ స్థాపకుడు మహర్షి దయానంద దీపావళి రోజున నిర్వాణం పొందారు.
8. జైనుల ప్రత్యేకమైన రోజు ఆధునిక జైనమత స్థాపకుడు మహావీర్ తీర్థంకరుడు కూడా దీపావళి రోజున నిర్వాణం పొందారని భావిస్తారు.

**అష్టోత్తరం పూర్తయిన తర్వాత కింది మంత్రాన్ని జపిస్తూ కుడివైపునకు మూడు సార్లు ప్రదక్షిణ చేయాలి.**

యానకాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మ పాపసంభవ
త్రాహిమాం కృపయా దేవి శరణాగత వత్సల
అన్యథా శరనం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్ష మహేశ్వరి
శ్రీలక్ష్మీదేవ్యై నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

### సాష్టాంగ నమస్కారం

**నమస్తే లోకజనని నమస్తే విష్ణు వల్లభే**
**పాహిమాం భక్తవరదే శ్రీలక్ష్మ్యైతే నమో నమః**
**శ్రీలక్ష్మీదేవ్యై నమః సాష్టాంగనమస్కారన్ సమర్పయామి**

సంధ్యాసమయంలో ఆవు నెయ్యితో దీపాలను ఇంటిముందర వరస క్రమంలో వెలిగించాలి.ఆమెను అష్ట భుజ మహాలక్ష్మిగా వర్ణించారు. త్రిమూర్తులలో ఒకరైన శ్రీమహావిష్ణువు దేవేరి, భృగుమహర్షి కుమార్తె అయిన లక్ష్మి దుర్వాసుని శాపంతో క్షీరసాగర మథనంలో ఉద్భవించింది. జైన మతంలో కూడా మహాలక్ష్మి తన భక్తులను కష్టాల నుంచి కాపాడి వారికి సిరిసంపదలను కలుగజేస్తుందని నమ్ముతారు. ఋగ్వేద కాలంలో అదితి, రాకా, పురంధ్రి మొదలగు దేవతలను మాతృమూర్తులుగా ఆరాధించారు. అధర్వణ వేదరాసినీవాల్ని అనే దేవతనూ విష్ణుపత్నిగా నుతించింది. వీరిలో ఏ దేవత లక్ష్మీదేవికి మాతృరూపమో తెలియడంలేదు.

లక్ష్మి దేవి గురించి వివిధ గాధలు పురాణాలలోను, ఇతిహాసాలలోను ఉన్నాయి. శ్రీ మహా విష్ణువునకు సృష్ట్యాది నుండి లక్ష్మి తోడుగానే ఉన్నదని, ఆమె నిత్యానపాయిని ఎన్నడూ విడివడనిది అని అర్థం. లక్ష్మీనారాయణులు వేరు వేరు కారని అని శ్రీవైష్ణవ సంప్రదాయంలో చెబుతారు.

### లక్ష్మీదేవి అష్టోత్తరం..పూలు, అంక్షితలతో పూజ.

ఓం ప్రకృత్యై నమః
ఓం వికృత్యై నమః
ఓం విద్యాయై నమః
ఓం సర్వభూతహితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః
ఓం సురభ్యై నమః
ఓం పరమాత్మికాయై నమః
ఓం పద్మాలయాయై నమః
ఓం పద్మాశన్యై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయై నమః
ఓం నిత్యపుష్టాయై నమః
ఓం విభావర్యై నమః
ఓం ఆదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓంకామాక్ష్యై నమః
ఓం క్రోధసముద్భవాయై నమః
ఓం అనుగ్రహప్రదాయై నమః
ఓం బుద్ధ్యై నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం దీప్తాయై నమః
ఓం లోకశోకవినాశిన్యై నమః
ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మహస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమలాదరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మగంధిన్యై నమః
ఓం పుణ్యగంధిన్యై నమః
ఓం సుప్రసన్నయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యై నమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః
ఓం ఆహ్లాదజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యై నమః
ఓం విమలాయై నమః
ఓం విశ్వజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం దారిద్రనాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః
ఓం శాంతాయై నమః
ఓం శుక్లమాల్యాంబరాయై నమః
ఓం శ్రియై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యై నమః
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాగ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం హరిణ్యై నమః
ఓం ధనధాన్యకర్త్యై నమః
ఓం సిద్ధ్యై నమః
ఓం స్త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశ్మగతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యై నమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్యప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై/మంగళాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం విష్ణువక్షస్థలస్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః
ఓం నారాయణ సమాశ్రితాయై నమః
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం సర్వోపద్రవవారిణ్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః





## స్టంట్స్ స్వయంగా చేయడమే ఇష్టం అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్

తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.



# ద రాజాసాబ్ మరోమారు విడుదల వాయిదా


ప్రభాస్ హీరోగా మారుతీ డైరెక్షన్ లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించిన 'ద రాజాసాబ్' మూవీ పలు రిలీజ్ డేట్స్ మార్చుకుంది. ప్రస్తుతం సంక్రాంతి కానుకగా జనవరి 9వ తేదీన 'ద రాజాసాబ్' రానుందని వినిపిస్తోంది. అయితే ఈ డేట్ కూడా మారే అవకాశం ఉందని, ఈ సినిమా ఏకంగా సమ్మర్ కు షిఫ్ట్ అవుతోందని ఓ టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ ఫ్యాన్స్ అయోమయంలో పడ్డారు. ఎందుకంటే ఈ సినిమాతో పాటు ప్రభాస్ అంగీకరించిన చిత్రాల పరిస్థితి ఏంటనీ అభిమానులు తికమకలో ఉన్నారు. అయితే ప్రభాస్ ఓ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నారని కాబట్టి ఏ లాంటి ఆందోళన చెందవలసిన పనిలేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

'ద రాజాసాబ్' పోస్ట్ పోన్ అవుతుందన్న మాట వినిపించడానికి ఓ కారణం ఉందని కొందరు చెబుతున్నారు. ఈ చిత్ర నిర్మాత టి.జి.విశ్వప్రసాద్ తమ నిర్మాణ సంస్థ ద్వారా టాప్ స్టార్స్ తో సినిమాలు తీసే ప్రయత్నంలో ఉన్నారు. అందులో భాగంగానే పవన్ కళ్యాణ్‌తో ఓ మూవీ తీస్తాననీ అన్నారు. అంతేకాదు, పవన్ కళ్యాణ్ 'ఓజీ మూవీ రిలీజ్ అయినప్పుడు, సూపర్ హిట్ టాక్ తో సాగుతోన్న తమ 'మిరాయ్' మూవీని ఎత్తేసి మరీ 'ఓజీ' షోస్ వేయడానికి ఓకే చెప్పారు విశ్వప్రసాద్.

ఈ నేపథ్యంలోనే రాబోయే సంక్రాంతి బరిలో చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో వస్తోన్న 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం తమ 'ద రాజాసాబ్'ను పోస్ట్ పోన్ చేస్తున్నారనీ వినిపిస్తోంది. అయితే ప్రభాస్ మాత్రం 'ద రాజాసాబ్'ను పూర్తి చేసిన వెంటనే హను రాఘవపూడి డైరెక్షన్ లో తాను నటిస్తున్న 'ఫౌజీ' షూటింగ్ లో పాల్గొంటారు. ఆ తరువాత నవంబర్ లో సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్ లో 'స్పిరిట్' మూవీలో ప్రభాస్ నటించబోతున్నారు. ఈ రెండు సినిమాలలో ఒకటి 2026 ద్వితీయార్థంలో, మరోటి 2027లో వస్తుందనీ అంటున్నారు.

ఫౌజీ, స్పిరిట్' మూవీస్ తరువాత గతంలోనే తాను అంగీకరించిన 'కల్కి -2', 'సలార్-2' చిత్రాలనూ ప్రభాస్ పూర్తి చేయవలసి ఉంది. వీటిలో ఓ సీక్వెల్ ను 2026లోనే ఆరంభిస్తారట. ఆ తరువాత 2027లో మరో సీక్వెల్ కు ముహూర్తం పెడతారు. అంటే ఈ సీక్వెల్స్‌లో ఒకటి 2027లో విడుదలవుతుంది, మరోటి 2028లో వస్తుందని తెలుస్తోంది. వీటితో పాటే ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో ప్రభాస్ ఓ మూవీ చేయనున్నారని సమాచారం. ఇదిలా ఉంటే 'ద రాజాసాబ్' రిజల్ట్ ను బట్టి ఆ సినిమాకు కూడా సీక్వెల్ చేసే యోచన ఉందని అంటున్నారు..

ఇదే జరిగితే తెలుగునాట ప్రభాస్ 'సీక్వెల్ స్టార్'గా జేజేలు అందుకొనే పరిస్థితి నెలకొంటుంది.



## కావాలనే చేశా..

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

## 23 నుంచి ఓటిటిలోకి ఓజి మూవీ

'ఓజీ' సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. ఈ నెల 23 నుంచి 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ కానుంది. 'పదేళ్ల క్రితం ముంబయిలో వచ్చిన తుపాను.. మళ్లీ తిరిగి వస్తున్నాడు' అంటూ సదరు సంస్థ స్ట్రీమింగ్ వివరాలు ప్రకటించింది. ఈ మేరకు సోషల్ వేదికగా పోస్టర్ విడుదల చేసింది. తెలుగుతో పాటు పలు భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్టు తెలిపింది. పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైన సంగతి తెలిసిందే. ఓజస్ గంభీర గా పవన్.. అభిమానుల్లో జోష్ నింపారు. ఆయన లుక్స్, యాక్షన్, తమన్ అందించిన నేపథ్య సంగీతం సినీ ప్రియుల్ని విశేషంగా అలరించాయి. అనగనగా ఒక రాజు. అతనికి రక్షణగా నిలిచిన ఓ యోధుడు. కానీ, శత్రువుల ప్రార్థనలు ఫలించి ఆ యోధుడు పదేళ్లపాటు కన్నతండ్రి లాంటి రాజుకి దూరమవుతాడు. ఇదే అదనుగా శత్రు మూక చెలరేగిపోతుంది. ఆ రాజుని ఇబ్బందులపాలు చేసి, అతని రాజ్యాన్ని అక్రమ కార్యకలాపాలకి అడ్డాగా మార్చే ప్రయత్నం చేస్తుంది. రాజుకీ, రాజ్యానికీ కష్టం వచ్చిందని తెలిశాక ఆ యోధుడు మళ్లీ తిరిగొచ్చాడు. అతను వచ్చాక ఏం జరిగిందన్నదే ఈ కథ. ఇందులో రాజు సత్య దాదా (ప్రకాశ్‌రాజ్) అయితే, ఆయనకి రక్షణగా నిలిచిన యోధుడే ఓజస్ గంభీర అలియాస్ ఓజీ (పవన్ కల్యాణ్). సత్య దాదానీ, ఆయన రాజ్యం లాంటి పోర్ట్‌ని కష్టాల పాలు చేసేందుకు వచ్చినవాడే ఓమి (ఇమ్రాన్ హాష్మీ). క్రూరమైన మనస్తత్వమున్న ఓమిని... ఓజీ (క్షఉ) ఎలా ఎదుర్కొన్నాడు? ఓమి వెనక ఎవరున్నారు? అసలు ఈ ఓజీ ఎవరు? అతనికీ జపాన్‌లోని సమురాయ్ వంశానికీ సంబంధం ఏమిటి? తన పేరు చెబితే ముంబయి అండర్ వరల్డ్ ఎందుకు గడగడలాడిపోతుంది? పదేళ్ల తర్వాత కూడా మళ్లీ శత్రువుల్ని అదేస్థాయిలో భయపెట్టాడా లేదా? అన్నది మిగతా కథ.



## రశ్మిక మదంన్న థామా.. రెండున్నర గంటలు

బాలీవుడ్ క్రేజీ హీరో ఆయుష్మాన్ ఖురానా, నేషనల్ క్రష్ రశ్మిక మందణ్ణ నటిస్తున్న 'థామా' సినిమా పాన్ ఇండియా స్థాయిలో దీపావళి కానుకగా ఈ నెల 21న జనం ముందుకు రాబోతోంది. ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ హారర్ మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో



మూవీకి 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూట్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. ఇప్పటికే తెలుగులో దీపావళి పండగ సందర్భంగా 'మిత్రమండలి, తెలుసు కదా, డ్యూడ్, కె- ర్యాంప్' చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. ఇక రశ్మిక మందణ్ణ నటించిన 'థామా' కూడా ఈ నెల 21న విడుదలైపోతే... దీపావళి చిత్రాలలో దేనిది పైచేయి అనేది తేలిపోతుంది.

PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154